జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 | సంచిక :200 | పేజీలు 8 | వెల : 5 | మంగళవారం 01 ఏప్రిల్ 2025

జాతీయ దినపత్రిక
ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
వాస్తవాల్లే వార్తలుగా వ్రాసే సత్తా ఉన్న దినపత్రిక

CELEBRATING 9 Years ANNIVERSARY
వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...
9వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉదయం దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.
వాస్తవాలే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.
పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనులు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....
మీ... ఉదయం దినపత్రిక ఎడిటర్

తారీఫ్

| | |
|---|---|
| | బ్లాక్ & వైట్ పేజీ |
| బ్యాక్ కవర్ పేజీ మల్టీకలర్ : 50,000/- | బ్యాక్ పేజీ : 20,000/- |
| ఇన్నర్ మల్టీకలర్ పేజీ : 20,000/- | ఇన్నర్ పేజీ : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజీ : 70,000/- | ఫ్రంట్ పేజీ : 30,000/- |

ప్రకటనదారులకు విజ్ఞప్తి...
గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉదయం తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.

## ఔటర్‌పై పెరిగిన టోల్ చార్జీలు




**నేటి నుంచి అమల్లోకి రానున్న నిబంధనలు**

హైదరాబాద్:హైదరాబాద్ ఔటర్ రింగ్‌రోడ్డుపై టోల్ చార్జీలు మరోసారి పెరిగాయి. పెరిగిన చార్జీలు ఏప్రిల్ 1 నుంచి అమలులోకి వస్తాయని ఐఆర్‌బీ ఇన్‌ఫ్రా లిమిటెడ్ సంస్థ వెల్లడించింది. హెచ్?ఎండీఏ పరిధిలోని హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ నిర్వహణలో ఉండే ఓఆర్ఆర్‌ను ఐఆర్?బీ సంస్థ రెండేండ్ల క్రితం 30 ఏండ్ల కాలానికి లీజు తీసుకుంది. నిబంధనల ప్రకారం ఏటా 5 శాతం వరకు టోల్‌ఛార్జీలను పెంచుకునే వెసులుబాటు సంస్థకు కల్పించింది. ఇందులో భాగంగా టోల్? ధరలను పెంచింది. దీని ప్రకారం కారు, జీపు, వ్యాన్, లైట్ వాహనాలకు కిలోమీటర్‌కు 10 పైసలు పెంచింది. దీంతో ప్రస్తుతం కిలోమీటర్‌కు రూ.2.34గా ఉన్న చార్జీలు రూ.2.44కు పెరిగాయి. అదేవిధంగా మినీబస్, ఎల్‌సీవీలకు కిలోమీటర్‌కు 20 పైసలు వడ్డించింది. దీంతో ప్రస్తుతం ఉన్న రూ.3.77 నుంచి రూ.3.94కు చేరింది. 2 యాక్సిల్ బస్సులకు కిలోమీటర్‌కు రూ.6.69 నుంచి రూ.7కు పెంచింది. భారీ వాహనాలకు కిలోమీటర్‌కు రూ.15.09 నుంచి రూ.15.78కు పెంచింది. ప్రతి ఏడాది ఏప్రిల్ 1న టోల్‌చార్జీలను సంస్థ పెంచుతూ వస్తున్నది. ఇందులో భాగంగా గతేడాది లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో జూన్ నుంచి పెరిగిన చార్జీలు అమల్లోకి వచ్చాయి. తాజాగా మరోసారి చార్జీలను పెంచింది.

## ఆంధ్రప్రదేశ్ ఐకానిక్ క్యాపిటల్‌గా విశాఖ



**పెట్టుబడులతో మారనున్న రూపురేఖలు**

**ప్రజాదర్బార్‌లో అర్జీలు స్వీకరించిన లోకేశ్**

**విశాఖపట్టణం:**విశాఖను ఆంధ్రప్రదేశ్ ఐకానిక్ క్యాపిటల్ గా మార్చుతామని, విశాఖ రీజియన్ పెట్టుబడులకు కేంద్రంగా మారుతోందని మంత్రి నారా లోకేష్ అన్నారు.. ఆర్థికవృద్ధిలో విశాఖను దేశంలోనే ఐదవ స్థానంలో నిలపాలనేది లక్ష్యంగా పెట్టుకున్నామన్న ఆయన.. విశాఖను ఒక బ్రాండ్ గా మార్చుతాం.. విశాఖలో 2029లోపు 5 లక్షల ఐటీ- ఉద్యోగాలను కల్పిస్తామని స్పష్టం చేశారు.. అనకాపల్లి జిల్లా పర్యటన కోసం.. విశాఖకు వచ్చిన ఆయన.. పార్టీ కార్యాలయంలో ప్రజల నుంచి విజ్ఞప్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాజకీయంగా విశాఖ ఎప్పుడూ మమ్మల్ని ఆదరిస్తూనే వుంది... 2019లో రాష్ట్రం అంతా ఒక విధమైన ఫలితం వస్తే.. ఇక్కడ టీడీపీ గెలిచింది.. 2024 ఎన్నికల మెజారిటీలో నాదే రికార్డు అనుకున్నా.. గాజువాక, భీమిలిలో నాకంటే ఎక్కువ మెజారిటీలు రావడం ఇక్కడ ప్రజల ఆదరణకు నిదర్శనంగా అభివర్ణించారు.. విశాఖలో అర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ ప్రారంభం కానుంది.. హైడ్రో పవర్ గేమ్ చేంజర్ కానుంది అన్నారు మంత్రి లోకేష్.. గతంలో వెళ్ళిపోయిన లులూ గ్రూప్ మళ్ళీ ల్యాండ్ మార్క్ కన్వెన్షన్ హాల్ నిర్మాణానికి సిద్ధం అవుతోందని వెల్లడించారు.. భోగాపురం ఎయిర్‌పోర్ట్‌తో విశాఖ రూపు రేఖలు మారిపోనున్నాయి.. అంతర్జాతీయ సదుపాయాలతో మరిన్ని స్టేడియాలను నిర్మాణం చేస్తాం అన్నారు.. మూడేళ్లలో అమరావతి నిర్మాణం పూర్తయ్యేలోపు ప్రపంచ శ్రేణి మౌలిక సదుపాయాలతో విశాఖ కూడా అంతర్జాతీయ నగరంగా మారుతుందని మంత్రి నారా లోకేష్ వెల్లడించారు..లోకేశ్ తన రెండో రోజు పర్యటనలో సోమవారం ఉదయం విశాఖ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 60వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. వివిధ సమస్యలతో బాధపడుతున్న సామాన్య ప్రజానీకం నుంచి మంత్రి నారా లోకేష్ అర్జీలు స్వీకరించారు. కూటమి ప్రభుత్వం అందరికీ అండగా ఉంటుందని భరోసా

మిగతా 2లో

## సీఎం చంద్రబాబు ఆలోచనలు అద్భుతం..
## ఆనంద్ మహీంద్రా ప్రశంసలు






ముంబయి: ఏపీ సీఎం చంద్రబాబు ఆలోచనలు అద్భుతంగా ఉంటాయని ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా అన్నారు. ఈమేరకు ఆయన 'ఎక్స్'లో పోస్టు చేశారు. అరకు కేఫ్‌లు విస్తరిస్తున్న తీరును చూసి ఆయన సంతోషిస్తారని పేర్కొన్నారు. పారిస్ కేఫ్‌ల్లోని ఎలక్ట్రానిక్ స్క్రీన్లపై అరకులోని గిరిజనుల జీవనశైలికి సంబంధించిన చిత్రాలు, వీడియోలు ప్రదర్శించనున్నట్లు తెలిపారు. ఇక్కడి కాఫీ ప్యాకేజింగ్‌ని గిరిజనుల వేషధారణ, భారతదేశంలోని వైవిధ్యమైన రంగుల స్ఫూర్తితో రూపొందించినట్లు వివరించారు.మరోవైపు ఈ నెల 29న కూడా కూడా ఆనంద్ మహీంద్రా 'ఎక్స్'లో ఆసక్తికర పోస్టు పెట్టారు. 'పారిస్‌లో మా రెండో అరకు కాఫీ స్టాల్' అంటూ వీడియో పెట్టారు. దీనిపై సీఎం చంద్రబాబు స్పందించారు. పచ్చని అరకులోయ నుంచి పారిస్ నడిబొడ్డుకు 'మేడ్ ఇన్ ఏపీ' ఉత్పత్తి చేరడం, ప్రపంచవ్యాప్తంగా తగిన గుర్తింపు లభించడం స్ఫూర్తిదాయకమని సీఎం పేర్కొన్నారు.

## 'మహా విషాదం'




**మయన్మార్.. 2వేలకు పైనే మృతులు.. ఇంకా దొరకని వందల మంది ఆచూకీ!**

**మయన్మార్‌లో భూకంపం ప్రభావంతో మృతుల సంఖ్య 2వేలు దాటింది.**

2లో

## సెలవుల్లో పనిచేసిన రిజిస్ట్రార్ కార్యాలయాలు




**దాదాపు 16 కోట్ల ఆదాయం సమకూరినట్లు అంచనా**

**అమరావతి:**ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఆది, సోమవారాల్లో సెలవు రోజులైనా కూడా పనిచేశాయి. 2024 - 2025 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మార్చి 30, 31 చివరి రోజులు కావటంతో ఈ రెండు రోజులు కూడా రిజిస్ట్రార్ కార్యాలయాలు పనిచేసేలా ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. దీంతో సిబ్బంది ఉగాది పండుగ, రంజాన్ పండుగ రెండు రోజులు కూడా రిజిస్ట్రార్ కార్యాలయాలకు వచ్చి విధులు నిర్వర్తించారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు రిజిస్ట్రేషన్లును నిర్వహించారు. శనివారం అమావాస్య కావటంతో ఆదివారం ఉగాది పండుగ రోజు కొన్ని రిజిస్ట్రేషన్లు జరిగాయి. ఇక సోమవారం రంజాన్ పండుగ రోజు కూడా స్వల్ప సంఖ్యలో రిజిస్ట్రేషన్లు జరిగాయి. ఉగాది పండుగ రోజున రాష్ట్ర వ్యాప్తంగా 8 కోట్ల రూపాయల ఆదాయం రిజిస్ట్రేషన్ శాఖ ద్వారా ప్రభుత్వానికి సమకూరింది. ఇందులో 2 కోట్ల ఆదాయం గుంటూరు జిల్లా నుంచి వచ్చింది. సాధారణ రోజుల్లో రోజుకు 30 కోట్లకుపైగా ఆదాయం ప్రభుత్వానికి ప్రతి రోజు రిజిస్ట్రేషన్ల శాఖ నుంచి వస్తుంది. అయితే, ఆ మేర ఆదాయం రాకపోయినప్పటికీ సెలవు రోజుల్లో కొంత మేరకు ఆదాయం వచ్చిన-ల్గ÷టెంది. రెండో రోజున కూడా ఇదే విధంగా 8 కోట్ల వరకు ఆదాయం వస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

## యువత కోసం పవన్ తపన

**ఉత్తరాంధ్రకు పెట్టుబడులే లక్ష్యం**

**మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి**



విశాఖపట్టణం:యువత కోసం డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తపన పడుతున్నారని, ఉత్తరాంధ్రకు భారీ పెట్టుబడులు వస్తాయని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.. విశాఖపట్నంలో ఆయన మాట్లాడుతూ.. ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు ఉత్తరాంధ్ర యువతకు ఉపాధి కల్పించాలని తపన పడుతున్నతారు.. ఉత్తరాంధ్రకు భారీ స్థాయిలో పెట్టుబడులు వస్తాయనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు.. దీపం పథకం -2, లో భాగంగా 99 లక్షల మంది లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ అందించాము. గతంలో ఎప్పుడు లేని విధంగా ధాన్యం కొనుగోలు చేసి 24 గంటలలో రైతులకు డబ్బులు అందించాం.. మారుమూల గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పిస్తున్నాం.. పవన్ కల్యాణ్ గిరిజన గ్రామాలలో పర్యటించి రోడ్లకు శంకుస్థాపన చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఇక, జనసేన పార్టీ ఎమ్మెల్యేలు ఉన్న నియోజకవర్గాలలో అభివృద్ధి, సంక్షేమం అందించదనికి ప్రణాళిక తయారుచేసుకున్నాం అన్నారు నాదెండ్ల మనోహర్.. పిఠాపురంలో జనసేన ఆవిర్భావ సభ విజయవంతం అయ్యిందన్న ఆయన.. సభ విజయవంతం చేయడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు.. అన్ని స్థాయిలలో కమిటీలు ఏర్పాటు-కు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం.. టీడీపీ, బీజేపీతో కలసి ప్రజలు కోసం అంకితభావంతో జనసేన నాయకులు పనిచేయాలని సూచించారు..

గత ప్రభుత్వంలో విశాఖపట్నరంలో లాండ్ అదర్ సమస్య సృష్టించారు. ఋషికొండలో ప్రజాధనంతో ప్యాలస్ నిర్మించారు. విశాఖలో భూకబ్జాలకు పాల్పడ్డారు, పర్యావరణం విధ్వసం చేశారని మంత్రి నాదెండ్ల మనోహర్ మండిపడ్డారు.. కానీ లభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.

## తిరుపతిలో వైభవంగా బ్రహ్మోత్సవాలు



**తిరుపతి:**తిరుపతి శ్రీ కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్స వాలు భాగంగా ఐదో రోజు సోమవారం శ్రీరామచంద్రుడు మోహినీ అవతారంలో పల్లకీలో ఊరేగుతూ భక్తులకు దర్శనం ఇచ్చాడు. ఈ సందర్భంగా ఆలయ నాలుగు మాడ వీధుల్లో జరిగిన ఉత్సవంలో భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ సురాసురులు అమృతం కోసం క్షీరసాగరాన్ని మథిస్తారని, చివరికి వారు కోరుకున్న అమృతం లభిస్తుందని, దానిని పంచుకోవడంలో కలహంలో అసురులను వంచించి, సురులకు అమృతాన్ని పంచడానికి శ్రీహరి మోహినీ రూపంతో సాక్షాత్కరించాడని అన్నారు. తనకు భక్తులు కానివారు ఆ మాయాధీసులు కాక తప్పదనీ, తనకు ప్రసన్నులైన వారు మాయను సులభంగా దాటగలరనీ మోహినీ రూపం తెలియజేస్తుందన్నారు. అనంతరం ఆలయంలో స్నపన తిరుమం జనం వేడుకగా జరిగింది. రాత్రి 7 నుంచి 10 గంటల వరకు గరుడసేవ నిర్వహించనున్నారు. తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామి వారి దర్శనానికి 31 కంపార్టుమెంట్లలో వేచియున్నారు. టోకెన్లు లేని భక్తులకు 18 గంటల్లో సర్వదర్శనం అవుతుందని ఆలయ అధికా రులు వివరించారు. నిన్న స్వామివారిని 62,263 మంది భక్తులు దర్శించుకోగా 25,733 మంది తలనీలాలు సమర్పించుకున్నారు.

# ప్రజారోగ్యానికి 64 వేల కోట్లు ఖర్చు

ఆశ్రయం కల్పించడానికి నాలుగు కోట్ల ఇళ్లను నిర్మించాం. 81 కోట్ల మందికి నెలకు ఐదు కిలలో ఉచిత రేషన్‌ను కేంద్ర ప్రభుత్వం అందించిందని ఆయన అన్నారు. 2014 వరకు 12 కోట్ల కుటుంబాలకు టాయిలెట్ సౌకర్యాలు లేవు. రాష్ట్రంలో ప్రతి ఇంటికి టాయిలెట్లు- అందించిన రాష్ట్రంగా హర్యానా నిలిచింది. దానికి హర్యానా ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. మోడీ ప్రభుత్వం మౌలిక సదుపాయాల రంగంలో విశేష కృషి చేసింది. ప్రజారోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ కేంద్రాల కోసం రూ. 64 వేల కోట్లు ఖర్చు చేశామని అన్నారు. గత పది సంవత్సరాల్లో 700కిపైగా ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ ల్యాబ్‌లు, 382 బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్లు, 602 క్రిటికల్ కేర్ బాక్స్‌లు స్థాపించాము. నేడు దేశంలో 23 ఎయిమ్స్ ఆసుపత్రులు ఉన్నాయి. గతంలో వైద్య విద్యార్థులకు కేవలం 51 సీట్లు మాత్రమే ఉండేవి. నేడు వాటి సంఖ్యను 1,15,000కి పెంచాము. రాబోయే ఐదు సంవత్సరాల్లో మరో 85 వేల సీట్లను పెంచనున్నామని ఆయన పేర్కొన్నారు. గతంలో హర్యానాలో కులతత్వం కారణంగా ఉద్యోగాలలో అవినీతి పెరిగిపోయి రాష్ట్ర పరువుపోయింది. కానీ బిజెపి ప్రభుత్వ హయాంలో 80 వేల ఉద్యోగాలు ఇచ్చి ప్రజాస్వామ్యంలో కులం ఆధారంగా రాజకీయాలు జరగవని నిరూపించింది అని అమిత్‌షా అన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మాజీ ముఖ్యమంత్రి హయాంలో రాష్ట్ర బడ్జెట్ 37 వేల కోట్లు ఉండేది. అదే ఇప్పుడు నయాబ్ సింగ్ సైనీ నేతృత్వంలోని హర్యానాకు కేటాయించిన బడ్జెట్ రెండు లక్షల కోట్లకు పెరిగింది అని అమిత్‌షా హైలెట్ చేశారు.

## అంతకంతకూ పెరుగుతున్న పసిడి ధరలు

న్యూఢిల్లీ: బంగారం ధరలు అంతకంతకే పెరిగిపోతున్నాయి. దాంతో సామన్యులకు బంగారం కొనుగోలు తలకు మించిన భారంగా మారిపోతున్నది. అంతర్జాతీయ మార్కెట్‌లో రానున్న ఏడాదిన్నర కాలంలో ఔన్స్ బంగారం ధర 3500 డాలర్లకు చేరుకునే అవకాశం ఉన్నదని ఓ సంస్థ తన నివేదికలో పేర్కొన్నది. అంటే భారత కరెన్సీలో తులం బంగారం ధర రూ.1 లక్ష దాటుతుందని ఆ రిసెర్చ్ స్పష్టం చేసింది. అయితే 2025-26 ఆర్థిక సంవత్సరంలో నాన్ కమర్షియల్ కొనుగోళ్లు 10 శాతం పెరిగినప్పుడు మాత్రమే బంగారం ధర ఆ స్థాయికి చేరుతుందని తెలిపింది. 2025లో నాన్ కమర్షియల్ కొనుగోళ్లు 1 శాతం పెరిగితే అంతర్జాతయ మార్కెట్‌లో ఔన్స్ బంగారం సగటు ధర 3000 డాలర్లకు చేరిందని బోఫా గ్లోబల్ రిసెర్చ్ తెలిపింది. బంగారం ధరలు పెరగడానికి వివిధ కారణాలను సదరు సంస్థ వెల్లడించింది. చైనాకు చెందిన ఓ ఇన్సూరెన్స్ కంపెనీ తన ఆస్తుల్లో ఒక శాతాన్ని బంగారంపై పెట్టు-బడిగా పెట్టనుండటం కూడా బంగారం ధర పెంపునకు కారణమని తెలిపింది. ఆ కంపెనీ ఆస్తుల్లో ఒక శాతం అంటే ఒక ఏడాది గోల్డ్ మార్కెట్ విలువలో 6 శాతానికి సమానమని తెలిపింది. అదేవిధంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న సెంట్రల్ బ్యాంకులు తమ పోర్ట్‌ఫోలియోలను మరింత సమర్థంగా మార్చుకోవడం కోసం ప్రస్తుతం తమ దగ్గరున్న 10 శాతం బంగారం నిల్వలను 30 శాతానికి పెంచుకోబోతున్నాయి. అదేగనుక జరిగితే బంగారం ధరలకు అమాంతం రెక్కలు రానున్నాయని బోఫా గ్లోబల్ రిసెర్చ్ పేర్కొంది. స్టాక్ మార్కెట్ల ఒడిదొడుకుల నేపథ్యంలో రి-టైల్ ఇన్వెస్టర్లు బంగారంపై పెట్టు-బడులు పెట్టేందుకు ఎక్కువగా మొగ్గ చూపుతుండటం కూడా ధరలు పెరగడానికి కారణమని తెలిపింది.

# రాజీవ్ యువ వికాస్ పథకం గడువు పొడిగింపు

యువత వారి కాళ్లపై వారు నిలబడాలన్న మహోన్నత ఆశయంతో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకానికి పెద్ద మొత్తంలో నిధులు ఖర్చు చేస్తుందని డిప్యూటీ- సీఎం తెలియజేశారు. దశాబ్ద కాలంగా నిరుద్యోగ యువతపై ఇంత పెద్ద మొత్తంలో ఎప్పుడూ నిధులు ఖర్చు చేయలేదని ఆయన అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తాను ఈ పథకం ప్రగతిపై నిరంతరం సమీక్షిస్తామని అన్నారు.
దరఖాస్తుల స్వీకరణ మొదలు గ్రౌండింగ్ వరకు నిరుద్యోగ యువత ఇబ్బందులు ఎదుర్కోకుండా ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. అన్ని మండలపరిషత్, పురపాలక కార్యాలయాల్లో రాజీవ్ యువ వికాసం దరఖాస్తు ఫారాలను అందుబాటులో ఉంచాలని, అభ్యర్థులు అక్కడికక్కడే దరఖాస్తు చేసుకునే విధంగా ఏర్పాట్లు- చేయాలని జిల్లాల కలెక్టర్లను భట్టి ఆదేశించారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.
ఐటి,పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ఎంపి-కై-న లబ్ధిదారులకు పరిశ్రమల శాఖ అవగాహన కల్పిస్తుందని తెలిపారు. ఈ పథకం విజయవంతం కావడానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మాట్లాడుతూ ప్రతి మండల కార్యాలయంలోనూ, పురపాలక కార్యాలయంలోనూ దరఖాస్తులను
అందుబాటు-లో ఉంచాలని అన్నారు. ఈ దరఖాస్తుల పరిశీలనకు మండలస్థాయిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు- చేయాలని ఆదేశించారు. జిల్లా స్థాయి బ్యాంకర్లతో త్వరలో సమావేశం నిర్వహించి పథకాన్ని విజయవంతంగా అమలు చేయడానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్థికశాఖ స్పెషల్ సిఎస్ రామకృష్ణారావు, ప్రణాళికశాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానీయ, ఎస్ సి డెవలప్ మెంట్ ముఖ్య కార్యదర్శి శ్రీధర్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో బిజెపి గెలవాల్సిందే

**హైదరాబాద్:** కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి కుట్రలు చేసినా తెలంగాణలో ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండు స్థానాలను గెలుచుకున్నామని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ప్రచారం చేసినప్పటికీ, ఓటర్లు బీజేపీకి మద్దతు తెలిపారని ఆయన వ్యాఖ్యానించారు. నాంపల్లిలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన బీజేపీ ఆఫీస్ బేరర్స్ మీటింగ్‌లో కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎంపీ ఈటల రాజేందర్ సహా ముఖ్యనేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ, స్థానిక సంస్థలు బలపడాలంటే బీజేపీ గెలవాలనే నినాదంతో బీజేపీ స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధమవుతుందని తెలిపారు కిషన్ రెడ్డి. కేంద్రం ఇచ్చే నిధులు తప్ప గ్రామ పంచాయితీలకు కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాలు ఏమాత్రం చేయలేకపోయాయని కిషన్ రెడ్డి ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం హామీలు ఇచ్చి నెరవేర్చలేదని, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ కూడా ఇచ్చిన హామీలను నెరవేర్చలేక చేతులెత్తేసిందని ఆయన మండిపడ్డారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ మళ్లీ రాకుండా ఈ రెండు పార్టీలపై పోరాటం చేయాలని ఆయన బీజేపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బీజేపీ బలపడాలని, రాష్ట్ర సమస్యలపై పోరాడాలని, అధికారంలోకి రావాలని ప్రజలు చూస్తున్నారు అని కిషన్ రెడ్డి అన్నారు.

# 'మహా విషాదం'

భూప్రకంపనలతో వణికిన మయన్మార్‌లో మహా విషాదం నెలకొంది. భూకంపం ధాటికి నేలమట్టమైన భవనాల శిథిలాలను తొలగిస్తున్న కొద్దీ మృతుల సంఖ్య భారీగా పెరుగుతోంది. భూవిలయంలో మృతుల సంఖ్య 2,056కి పెరగగా.. 3900 మందికి పైగా గాయపడినట్లు మయన్మార్ సైనిక ప్రభుత్వం వెల్లడించింది. ఇప్పటికీ ఇంకా 270 మంది ఆచూకీ లభ్యం కాలేదని తెలిపింది. ఒకవైపు మృతదేహాలు.. మరోవైపు క్షతగాత్రులతో అక్కడి ఆస్పత్రులు కిక్కిరిసిపోయాయి. భూకంపం వచ్చి మూడు రోజులు గడుస్తున్న నేపథ్యంలో శిథిలాల కింద చిక్కుకున్నవారి పరిస్థితిపై తీవ్ర ఆందోళన నెలకొంది. మరోవైపు, మూడు రోజులుగా రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతుండగా.. తమవారు సజీవంగానే ఉండొచ్చనే ఆశతో పలువురు తమ చేతులతో శిథిలాలను తొలగిస్తున్న దృశ్యాలు హృదయాలను కలచివేస్తున్నాయి.




మయన్మార్ భూవిలయం.. ప్రార్థనలు చేస్తూనే 700 మంది సజీవ సమాధి
మయన్మార్‌లో భూకంపం తీవ్రతపై సైనిక ప్రభుత్వం విడుదల చేస్తున్న సమాచారంపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. 2021 నుంచి ఆ దేశంలో మీడియాపై నియంత్రణ, ఇంటర్నెట్ వినియోగం పరిమితం చేయడం వంటి ఘటనలే ఇందుకు కారణం. అక్కడ వేలాది మంది ప్రజలు నీరు, విద్యుత్ లేక అల్లాడుతున్నట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. భూవిలయంతో జరిగిన విధ్వంసాన్ని కవర్ చేసేందుకు తమకు అనుమతించాలంటూ అంతర్జాతీయ జర్నలిస్టుల అభ్యర్థనను సైతం అక్కడి ప్రభుత్వం తిరస్కరించినట్లు సదరు కథనాలు తెలిపాయి. మరోవైపు, మయన్మార్‌లోని సాగింగ్ నగరంలోని ఓ హైస్కూల్‌లో ఎనిమిది మంది చిన్నారులు, ముగ్గురు టీచర్లు ఇప్పటికీ శిథిలాల్లోనే చిక్కుకొని ఉన్నట్లు సహాయక సిబ్బంది తెలిపారు.
థాయ్‌లాండ్‌లో 20కి పెరిగిన మృతులుఇదిలా ఉండగా.. థాయిలాండ్‌లో మృతుల సంఖ్య 20కి పెరిగింది. ప్రస్తుతం థాయ్‌లాండ్‌లో పరిస్థితి చాలా వరకు సాధారణ స్థితికి వచ్చినట్లు ఆ దేశ ప్రధాని పేటోంగ్టార్న్ షినవత్ర వెల్లడించారు. బ్యాంకాక్ నగరంలో కుప్పకూలిన ఎత్తైన భవనం వద్ద సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఆ భవనంలో వద్దే ఇప్పటివరకు 13 మృతదేహాలను గుర్తించారు. వీరిలో ఎనిమిది మంది పురుషులు కాగా.. ఐదుగురు మహిళలు ఉన్నట్లు అధికారులు తెలిపారు. అయితే, భవనాలు నేలమట్టమై మూడు రోజులు కావడంతో శిథిలాల కింద ఉన్నవారు సజీవంగా ఉండటం కష్టమేనని పలువురు పేర్కొంటున్నారు.

# హెచ్‌సిఎ, సన్‌రైజర్స్ వివాదం

**హైదరాబాద్:** హైదరాబాద్ క్రికెట్ సంఘం, సన్‌రైజర్స్ హైదరాబాద్ మధ్య జరుగుతున్న వివాదం ప్రస్తుతం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కాంప్లిమెంటరీ పాస్‌లు కోసం హెచ్‌సీఏ ఉన్నతాధికారులు ఎస్ఆర్‌హెచ్ ఫ్రాంఛైజీని బెదిరిస్తున్నారనే ఆరోపణలు వచ్చాయి. ఈ కారణంగా సన్‌రైజర్స్ హైదరాబాద్ తమ హోమ్ గ్రౌండ్ ఉప్పల్ స్టేడియాన్ని వదిలిపెట్టే అవకాశం ఉందని కొన్ని వార్తలు చక్కర్లు కొట్టాయి. ఇకపోతే ఈ విషయంపై తాజాగా తెలంగాణ ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి సీరియస్ అయ్యారు. ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యాన్ని వేధింపులకు గురిచేసి పాసులు అడిగిన విషయంపై సీఎంఓ కార్యాలయం అధికారులు వివరాలు సేకరించారు. ఈ నేపథ్యంలో ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యాన్ని పాసుల విషయంలో ఐఈఆ బెదిరించిందో లేదో అనే అంశంపై విజిలెన్స్ ఎంక్వయిరీకి ఆదేశించారు. ఈ అంశాన్ని విచారణ జరపాల్సిందిగా విజిలెన్స్ డిజి కొత్తకోట శ్రీనివాస్ రెడ్డికి ఆదేశాలు జారీ చేసారు. అయితే, ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యాన్ని పాసుల కోసం ఇబ్బంది పెడితే చర్యలు తీసుకుంటామని సీఎం రేవంత్ హెచ్చరికలు చేసారు. ఐపీఎల్ టికెట్లు, పాస్‌ల కోసం హెచ్‌సీఏ వేధిస్తోందని ఎస్ఆర్‌హెచ్ ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. ఉచిత టికెట్ల కోసం హెచ్‌సీఏ నుంచి ఎదురవుతున్న బెదిరింపుల నేపథ్యంలో తీవ్ర ఆందోళన చెందినట్లు హెచ్‌సీఏ కోశాధికారికి సన్‌రైజర్స్ ప్రతినిధి రాసిన లేఖ వెలుగులోకి వచ్చింది.ఒప్పందం ప్రకారం హెచ్‌సీఏకు 10శాతం కాంప్లిమెంటరీ టికెట్లు- కేటాయిస్తున్నామని, 50 సీట్ల సామర్థం ఉన్న ఎఫ్ 12ఏ కార్పొరేట్ బాక్స్ టికెట్లు- కూడా అందులో భాగమేనని ఆయన లేఖలో పేర్కొన్నారు. కానీ, ఈ ఏడాది దాని సామర్థం 30 మాత్రమే అని పేర్కొంటూ... అదనంగా మరో 20 టికెట్లు- కేటాయించాలని అడిగారని తీవ్ర ఆందోళన



వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే గత మ్యాచ్ సందర్భంగా ఎఫ్-3 బాక్సుకు తాళాలు వేశారని తెలిపారు. ఈ వ్యవహారం సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి వెళ్లడంతో హెచ్‌సీఏ తీరుపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హెచ్‌సీఏపై వస్తున్న ఆరోపణలపై విచారణ జరపాలని విజిలెన్స్ అధికారులను ఆదేశించారు. ఐపీఎల్ 2025 సీజన్‌కు సంబంధించి హెచ్‌సీఏకు ఒప్పందం ప్రకారం 10శాతం ఉచిత టిక్కెట్లు ఇవ్వాల్సి ఉంటుంది. అందులో భాగంగా 50 టిక్కెట్ల సామర్థం ఉన్న కార్పొరేట్ బాక్స్‌ను హెచ్‌సీఏకు కేటాయించారు. కానీ ఈ ఏడాది, ఆ బాక్స్ సామర్థం 30కి తగ్గిందని చెప్పి, అదనంగా మరో 20 టిక్కెట్లు ఇవ్వాలని హెచ్‌సీఏ డిమాండ్ చేసింది. దీనిపై చర్చిద్దాం అని ఎస్ఆర్‌హెచ్ ప్రతినిధులు సూచించగా.. ఒక మ్యాచ్ సందర్భంగా హెచ్‌సీఏ అధికారులు వారి కార్పొరేట్ బాక్స్‌కు తాళం వేశారు. చివరకు 20 టిక్కెట్లు ఇస్తేనే తాళం తీస్తామని హెచ్‌సీఏ ఒత్తిడి తెచ్చిందని ఆరోపణలు వచ్చాయి. ఈ పరిణామాల నేపథ్యంలో ఎస్ఆర్‌హెచ్ జనరల్ మేనేజర్ శ్రీనాథ్ హెచ్‌సీఏ కోశాధికారి శ్రీనివాస్ రావుకు లేఖ రాసినట్లు తెలుస్తోంది. ఈ లేఖలో గత రెండు సంవత్సరాలుగా హెచ్‌సీఏ పాసులు ఇచ్చినా సరే.. అదనంగా మరికొన్నిపాసులు ఇవ్వాలని వేధిస్తోందని ఆరోపించారు. ఉప్పల్ స్టేడియంలో ఆడడం ఇష్టం లేకుండా హెచ్‌సీఏ ప్రవర్తిస్తున్నట్లు అనిపిస్తోందని.. ఈ విషయాన్ని బీసీసీఐ, తెలంగాణ ప్రభుత్వం, ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్‌తో చర్చించి మరొక హోమ్ గ్రౌండ్ కోసం ఆలోచించాల్సి రావొచ్చని పేర్కొన్నారు. ఈ ఆరోపణలపై హెచ్‌సీఏ వెంటనే స్పందించింది. ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యం అధికారిక ఇమెయిల్ ద్వారా తమకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదని పేర్కొంది. సోషల్ మీడియాలో వస్తున్న వార్తలు అసత్యమని, కొందరు గుర్తుతెలియని వ్యక్తులు హెచ్‌సీఏ ప్రతిష్ట దెబ్బతీసేందుకు ఈ
రకమైన ప్రచారం చేస్తున్నారని హెచ్‌సీఏ అధ్యక్ష కార్యాలయం తెలిపింది. సోషల్ మీడియా, పలు వెబ్‌సైట్లలో ప్రచారమవుతున్న వార్తల్లో వాస్తవం లేదని అధికారులు అంటున్నారు. ఒకవేళ నిజంగానే ఈమెయిల్స్ వచ్చుంటే.. ఆ సమాచారం హెచ్‌సీఏ లేదా ఎస్ఆర్‌హెచ్ అధికారిక ఈమెయిల్స్ నుంచి కాకుండా గుర్తు తెలియని ఈమెయిల్స్ నుంచి లీక్ చేయడం వెనుకున్న కుట్ర ఏంటి?. హెచ్‌సీఏ-ఎస్ఆర్‌హెచ్ ప్రతిష్టను తీసేందుకు కొందరు పనిగట్టు-కొని చేస్తున్న దుష్ప్రచారమని అన్నారు. ఈ -మెయిల్స్ నకిలీవా, నిజమైనవా? తెలుసుకోవడానికి ఎస్ఆర్‌హెచ్ నుంచి కూడా మీడియా స్పష్టమైన వివరణ తీసుకోవాలని హెచ్‌సీఏ అధ్యక్ష కార్యాలయం పేర్కొంది.

## హైదరాబాద్‌లో వాన్‌గార్డ్ పెట్టుబడులు

**హైదరాబాద్:** ప్రపంచంలోని అత్యంత ప్రతిష్టాత్మక సంస్థలలో ఒకటైన వాన్‌గార్డ్ కంపెనీ హైదరాబాద్‌లో గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ (ఏఈఈ) ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. మన దేశంలో వాన్ గార్డ్ నెలకొల్పే తొలి జీసీసీ ఇదే కావటం విశేషం. వాన్ గార్డ్ ప్రతినిధి బృందం సోమవారం ఉదయం బంజారాహిల్స్ లోని సీఎం నివాసంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డితో భేటీ అయింది. వాన్‌గార్డ్ సీఈఓ సలీం రాంజీ, ఐటీ- డివిజన్ సీఐఓ, ఎండీ నితిన్ టాండన్, చీఫ్ హెచ్ఆర్ ఆఫీసర్ జాన్ కౌచర్, జిసిసి-వాన్‌గార్డ్ ఇండియా హెడ్ వెంకటేష్ నటరాజన్ నేతృత్వంలో కంపెనీ ప్రతినిధి బృందం ఈ చర్చల్లో పాల్గొన్నారు. ముఖ్యమంత్రితో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఉన్నతాధికారులు ఈ సమావేశంలో ఉన్నారు. ఈ సందర్భంగా జరిగిన చర్చల అనంతరం హైదరాబాద్‌లో జీసీసీ ఏర్పాటు నిర్ణయాన్ని ఆ సంస్థ ప్రకటించింది. ఈ ఏడాది చివరి నాటికి హైదరాబాద్‌లో తమ జీసీసీ కార్యాలయాన్ని అధికారికంగా ప్రారంభించనున్నట్లు తెలిపింది. రాబోయే నాలుగు సంవత్సరాల్లో 2,300 మంది ఉద్యోగులను నియమించుకోవాలని లక్ష్యంగా నిర్ణయించింది. వాన్‌గార్డ్ ప్రపంచంలో పేరొందిన పెట్టుబడి సంస్థ. ప్రపంచ వ్యాప్తంగా సుమారు 10 ట్రిలియన్ డాలర్ల విలువైన ఆస్తులను ఈ కంపెనీ నిర్వహిస్తుంది ప్రపంచ వ్యాప్తంగా 50 మిలియన్లకు పైగా పెట్టుబడిదారులకు తమ సేవలు అందిస్తుంది. హైదరాబాద్‌లో వాన్ గార్డ్ ఏర్పాటు చేసే కేంద్రం ఇన్నోవేషన్ హబ్‌గా పనిచేయనుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా అనలిటిక్స్, మొబైల్ ఇంజనీరింగ్ వంటి అధునాతన సాంకేతిక రంగాల్లో అందుకు అవసరమైన ఇంజనీర్లను తక్షణమే నియమించుకోవాలని ఎ÷-లాన్ చేస్తోంది. హైదరాబాద్ లో వాన్ గార్డ్ జీసీసీ ఏర్పాటుకు ముందుకు రావటం ఆనందంగా ఉందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ రైజింగ్ విజన్‌లో భాగంగా హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి జీసీసీ గమ్య స్థానంగా తీర్చిదిద్దుతున్నామని అన్నారు. వాన్‌గార్డ్ రాకతో ప్రపంచ స్థాయిలో హైదరాబాద్ మరింత బలపడుతుందని అన్నారు. మన దేశంలోని ప్రతిభను ఉపయోగించుకోవడానికి, సాంకేతిక నిపుణులకు ఉద్యోగ అవకాశాలను మెరుగుపరుస్తుందని అన్నారు. ప్రభుత్వం తరఫున తగినంత సహకారం అందిస్తుందని కంపెనీ ప్రతినిధులకు భరోసా ఇచ్చారు. హైదరాబాద్‌లో వైవిధ్యమైన ప్రతిభతో పాటు, జీవన నాణ్యత, సాంకేతిక నైపుణ్యం, ఆవిష్కరణలకు అనుకూలమైన వాతావరణముందని కంపెనీ సీఈవో సలీం రాంజీ అభిప్రాయపడ్డారు. వీటికి తోడుగా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలతో హైదరాబాద్ను తమకు అనువైన చోటుగా ఎంచుకున్నా మన్నారు. తమ వినియోగదారులకు ప్రపంచస్థాయి సేవలను అందించటంతో పాటు ఏఐ, మొబైల్, క్లౌడ్ -టె-క్నాలజీలో ప్రతిభావంతులైన ఇంజనీర్లను అవకాశాలు కల్పించటం తమకు సంతోషంగా ఉందన్నారు.

## ఆంధ్రప్రదేశ్ ఐకానిక్ క్యాపిటల్‌గా విశాఖ

ఇచ్చారు. సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం ఇతర రాష్ట్రాల మాదిరిగా రెగ్యులరైజేషన్ కాకుండా ప్రత్యేక ఉపాధ్యాయుల నియామకాలను కేవలం డైరెక్ట్ రిక్రూట్ మెంట్ (డీఎస్సీ నోటిఫికేషన్) పద్ధతిలో మాత్రమే భర్తీ చేయాలని ఆంధ్రప్రదేశ్ నిరుద్యోగ ప్రత్యేక ఉపాధ్యాయ సమాఖ్య ప్రతినిధులు మంత్రి నారా లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. సమైక్యాంధ్ర ఉద్యమ సమయంలో ఏపీఎస్ఆర్టీసీ నర్సీపట్నం డిపోలో కాంట్రాక్ట్ కార్మికుడిగా పనిచేస్తూ తన భర్త మరణించాడని, కాంట్రాక్ట్ కార్మికుల కుటు-ంబాలకు బ్రెడ్ విన్నర్ స్కీమ్ వర్తింపజేస్తామని 2013లో యూనియన్‌తో జరిగిన అగ్రిమెంట్ అమలు చేయకపోవడంతో తమ కుటు-ంబం రోడ్డున పడిందని విశాఖకు చెందిన కె.రమాదేవి మంత్రి నారా లోకేష్‌ను కలిసి ఆవేదన వ్యక్తం చేశారు. బ్రెడ్ విన్నర్ స్కీమ్‌ను అమలుచేసి తమకు న్యాయం జరిగేలా చూడాలని విన్నవించారు. విశాఖ పెందుర్తి నియోజకవర్గం వేపగుంట జెడ్ పీహెచ్ స్కూల్ వెనుక ఉన్న ప్రభుత్వ స్థలాన్ని గత వైసీపీ ప్రభుత్వ అండతో కబ్జా చేసి భవనాలు నిర్మించారని, సదరు స్థలాన్ని కబ్జాదారుల నుంచి కాపాడాలని విశాఖకు చెందిన రేపర్తి రాజు విజ్ఞప్తి చేశారు. అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ ఫలితం లేదని వాపోయారు.ఇంజనీరింగ్ చదివిన తనకు ఉద్యోగ అవకాశం కల్పించాలని విశాఖపట్నానికి చెందిన కె.సౌజన్య విజ్ఞప్తి చేశారు. ఆయా అర్జీలను పరిశీలించి త్వరితగతిన పరిష్కారానికి కృషిచేస్తామని మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు.నగరంలోని పార్టీ కార్యాలయంలో ఉదయం 9.30 గంటలకు బయలుదేరి బీచ్‌రోడ్డులోని హోటల్ నోవాటెల్ విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు.

## హెచ్‌సియూ భూములు వేలం తగదు

హైదరాబాద్: హైదరాబాద్ కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూములు వేలం వేయాలనన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి తప్పు పట్టారు. ఈ మేరకు సోమవారం తన ఎక్స్ ఖాతా వేదికగా స్పందించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్లక్ష్య చర్యను తాను తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. పర్యావరణ విధ్వంసాన్ని వెంటనే ఆపాలని రేవంత్ ప్రభుత్వానికి ఈ సందర్భంగా ఆయన సూచించారు. హైదరాబాద్ పర్యావరణానికి ఇతోధికంగా తోడ్పాటును అందిస్తున్న ఈ ప్రదేశాలను రక్షించాలని సీఎం రేవంత్ రెడ్డిని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కోరారు. ఈ 400 ఎకరాల భూమిని వేలం వేయాలంటూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఆయన క్రూరమైన చర్యగా అభివర్ణించారు. ప్రతిపక్షాల గొంతు నొక్కడం..విద్యార్థులను అణచివేయడం.. చెట్లను నరికివేయడంతోపాటు- పచ్చదనం, జీవవైవిధ్యాన్ని నాశనం చేయడం దారుణమని ఆయన పేర్కొన్నారు. నిధుల సమీకరణ కోసం ఈ తరహా చర్యలు చేపట్టడం పట్ల ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ తరహా చర్యలను తెలంగాణలో కనికరం లేని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కంచ గచ్చిబౌలిలోని వందలాది ఎకరాల భూమిని ఈ ప్రభుత్వం వేలం వేయడం ద్వారా ఆ ప్రాంతంలోని గొప్ప వృక్షజాలంతోపాటు- జంతుజాలాన్ని నిర్లక్ష్యంగా తుడిచిపెట్టుకు పోవడం ఖాయమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మన జాతీయ పక్షులు - నెమళ్ళు అర్ధరాత్రి ఈ ప్రాంత జీవవైవిధ్యాన్ని నాశనం చేస్తున్నప్పుడు వాటి కేకలు వినడం హృదయ విదారకంగా ఉందన్నారు. హెచ్‌సియు వంటి ప్రఖ్యాత సంస్థలను ఆక్రమించుకుంటూనే..విద్యార్థుల గొంతులను దారుణంగా నొక్కేస్తున్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే ఇదే అంశంపై సీఎం రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి నాలుగు రోజుల క్రితం లేఖ రాసిన విషయం విదితమే. ఈ భూమల పట్ల రేవంత్ రెడ్డి ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై మండిపడ్డారు. ఇదిలావుంటే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విశ్వవిద్యాలయం భూముల అమ్మకం ప్రతిపాదనను ఉప సంహరించుకోవాలని బిజపి జాతీయ కార్యవర్గ సభ్యుడు, మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో సోమవారం ఈటల రాజేందర్ మీడియాతో మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం హెచ్‌సియూ భూములు అమ్మి అప్పులు కట్టాలనే నీచమైన ప్రయత్నం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొన్ని వేలమంది నిష్ణాతులను తీర్చిదిద్దిన ప్రముఖ విశ్వవిద్యాలయంలో రేవంత్ రెడ్డి ఎందుకు ఇలాంటి ఆలోచన చేస్తున్నారో తెలియడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. యూనివర్సిటీ- భూముల వేలాన్ని విద్యార్థులు, అధ్యాపకులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నా ప్రభుత్వం మొండిగా ముందుకు వెళుతోందని అన్నారు. హైదరాబాద్‌లో శ్మశానవాటికలకు కూడా జాగా దొరకని పరిస్థితి వచ్చిందని అన్నారు.



# త్వరలోనే మోడీ రిటైర్‌మెంట్

**ముంబై:** జాతీయ స్థాయిలో నాయకత్వ మార్పు కోసం ఆర్ఎస్ఎస్ ఒత్తిడి తెస్తోందని శివసేన నేత సంజయ్ రౌత్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అయితే ఆర్ఎస్ఎస్ ఇప్పుడు తదుపరి బీజేపీ జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకోవడంలో బీజీగా ఉంది.. ప్రధాని మోడీ పర్యటన సంఘ్ పరివార్‌లోని విస్తృత రాజకీయ ఎత్తుగడలో భాగమని సంజయ్ రౌత్ ఆరోపించారు. ఈ మేరకు ప్రధాని నరేంద్ర మోడీపై నేత సంజయ్ రౌత్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఇటీవల నాగ్‌పూర్‌లోని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆర్ఎస్ఎస్ కార్యాలయాన్ని సందర్శించడంపై శివసేన యూబీటీ- నాయకుడు సంజయ్ రౌత్ సంచలన వ్యాఖ్యలు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన పదవీ విరమణ ప్రణాళికలను ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్‌కు మోడీ తెలియజేశారని పేర్కొన్నారు. ఇక, ప్రధాని మోడీ వారసుడిని ఆర్ఎస్ఎస్ నిర్ణయిస్తుందని ఆయన తెలిపారు. నాకు తెలిసినంత వరకు గత 10-11 సంవత్సరాలలో మోడీ జీ ఎప్పుడూ కూడా ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించలేదు. ఇప్పుడు సందర్శించడం చూస్తుంటే కేవలం వారిసుడి ఎంపిక సందర్భంగానే ఇది జరిగిందన్న అనుమానం కలుగుతోందని అన్నారు. ఇక భవిష్యత్ నాయకుడిని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ నిర్ణయిస్తుందని సంజయ్ రౌత్ పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ గురించి నేను అర్థం చేసుకున్న రెండు విషయాలు మీకు తెలియజేస్తున్నాను.. మొదటిది, ఆ సంస్థ దేశ నాయకత్వంలో మార్పును కోరుకుంటుంది.. రెండోది, మోడీ జీ కాలం ముగిసింది.. ఆయనను కూడా మార్పును కోరుకుంటున్నారని చెప్పారు. మోదీ ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించడంలో వేరు పనులేమి ఉంటాయని అన్నారు. గత పదేళ్లలో ఎన్నడూ ఆర్ఎస్ఎస్ కార్యాలయానికి వెళ్లని ప్రధాని ఇప్పుడు వెళ్లడం వెనక ముఖ్యమైన కారణం ఇదే అయి ఉండొచ్చని అన్నారు. ఆయన పదవీవిరమణ చేయాలని యోచిస్తున్నారని.. తన రిటైర్మెంట్ ప్రణాళికల గురించి ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్‌తో చర్చలు జరపడానికే అక్కడికి వెళ్లి ఉంటారని అభిప్రాయం వ్యక్తంచేశారు. ఆర్ఎస్ఎస్ దేశ నాయకత్వంలో మార్పును కోరుకుంటున్నట్లు నేను నమ్ముతున్నాను. వారు ముందుగా తదుపరి భాజపా చీఫ్‌ను ఎన్నుకోవాలనుకుంటున్నారు. ఆ సంస్థ నియమాల ప్రకారం మోదీ కూడా రాజకీయాలకు రిటైర్మెంట్ ప్రకటించాలని అనుకుంటున్నారని.. అందుకే ఆయన మోహన్ భాగవత్‌ను కలిసి రిటైర్మెంట్ పత్రాన్ని సమర్పించడానికి వెళ్లి ఉంటారని సంజయ్ రౌత్ అనుమానాలు వ్యక్తం చేశారు. అయితే మోదీ రాజకీయ వారసుడు మహారాష్ట్ర నుంచే వస్తాడని బలంగా నమ్ముతున్నానని కూడా సంజయ్ రౌత్ అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ రిటైర్మెంట్‌పై సంజయ్‌రౌత్ చేసిన వ్యాఖ్యలను మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ కొట్టిపడేశారు. మోదీ నాయకత్వంలో తాము ఇంకా చాలా ఏళ్లు పని చేస్తామని అన్నారు. 2029లోనూ ఆయన ప్రధానిగా సేవలందిస్తారని పేర్కొన్నారు. సమర్థవంతమైన నాయకుడు తమను నడిపిస్తున్నప్పుడు వారసుడి కోసం వెతకాల్సిన అవసరం ఏముంటుందని ప్రశ్నించారు. 11 ఏళ్ల క్రితం ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం ప్రధాని మోదీ తొలిసారిగా ఆదివారం నాగ్‌పుర్‌లోని సంఘ్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించారు. తొలుత డా.హెడ్గేవార్ స్మృతి మందిరానికి వెళ్లిన ప్రధాని.. సంస్థ వ్యవస్థాపకుడు డా.కేశవ్ బలిరామ్ హెడ్గేవార్, రెండో సర్‌సంఘ్‌చాలక్ ఎంఎస్ గోళ్వాల్కర్‌లకు నివాళులు అర్పించారు. అనంతరం స్మృతిభవన్‌లో ఆరెస్సెస్ పదాధికారులతో భేటీ అయి వారితో గ్రూప్‌ఫొటో దిగారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్‌ను దేశ అజరామర సంస్కృతి, ఆధునికీకరణ వటవృక్షంగా అభివర్ణించారు. కాగా దేశ ప్రధానులు ఆర్ఎస్ఎస్ కార్యాలయాన్ని అధికారికంగా సందర్శించడం ఇది రెండోసారి. 2000 సంవత్సరంలో వాజ్‌పేయి మూడోసారి ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు దీనిని సందర్శించారు. అయితే అప్పట్లో ఎలాంటి విమర్శలు రాలేదు. కేవలం మోడీ సందర్శించడంతోనే సంజయ్ రౌత్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం.

జాతీయ దినపత్రిక Postal Licence No. L/KNL/3-52(D) 2018 - 2020
ఉదయం న్యూస్

# సంపాదకీయం

## చర్చల ఎజెండాను ప్రజలే నిర్ణయించాలి !

ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు చట్టసభల్లో చర్చకు రావడం లేదు. అసెంబ్లీ కావచ్చు, పార్లమెంట్ కావచ్చు రాజకీయనాయకులు తమ ఎజెండా మేరకు ముందకు సాగుతున్నారు. అందువల్ల ప్రజలే ముందుకు వచ్చి ప్రధాన సమస్యలపై రచ్చబండలో చర్చించాలి. సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయాలి. ప్రధానాంగా సాగు,తాగునీరు, రోడ్లు, కమ్యూనికేషన్, విద్యుత్, వైద్యం, విద్య, పన్నులు. నిత్యావసర ధరలపై చర్చచేయాలి. దరల పెరుగుదల, నివారణ చర్యలపై చర్చించి వాటిని తమ ప్రజాప్రతినిధులకు నివేదికల రూపంలో అందించాలి. చట్టసభల్లో ఈ సమస్యలు చర్చించాలని కోరాలి. ఎజెండాను ప్రజలే నిర్ణయించడం ద్వారా కొత్త రాజకీయాలకు తెలేపాలి. లేకుంటే చట్టసభల్లో సమస్యలు చర్చించరు. అందుకు అనుగుణంగా చట్టాలు రూపొందించడం జరగడం లేదు. ఎన్నికయ్యే సభ్యులు ఏం చేయబోతున్నారో ముందే హామీ ఇచ్చారు గనక వాటిపై నిలదీయాలి. ఎందుకంటే పార్లమెంట్‌లో చర్చలకు అవకాశం రావడం లేదు. గత పదేళ్లుగా ఏ అంశాన్ని కూడా చర్చించడానికి బిజెపి నేతృత్వంలోని ప్రభుత్వం ముందుకు రావడం లేదు. అవసరమైనన్ని రోజులు సమావేశాలు నిర్వహించడం, తమకు అనుకూలమైన బిల్లులు రూపొందించడం..ముగించడం అన్న ప్రక్రియను బిజెపి ఎంచుకుంది. ఇది ఎవరికి లాభమో ప్రజలు ఆలోచన చేయాలి. ఈ క్రమంలో బిజెపి అభ్యర్థులను ఈవిషయంలో ప్రజలు నిలదీయాలి. మీరు సమస్యలు చర్చించే స్వేచ్ఛను మీకు పార్టీ ఇస్తుందా అని అడగాలి. నియోజకవర్గ సమస్యలను చర్చించే అవకాశం ఏ ఒకకక ఎంపికి కూడా సరిగా రావడం లేదు. పార్లమెంట్ సమావేశాలు ఎన్నిసార్లు జరిగినా మొక్కుబడిగా ముగించేస్తున్నారు. ఏటా రెండుమూడుసార్లు సమావేశాలు జరుగుతున్నా ప్రధాన సమస్యలపై చర్చించేందు కు అధికార బిజెపి ముందుకు రావడం లేదు. గొప్పలు చెప్పుకుంటున్న బిజెపి నేతలు కూడా ప్రజల సమస్యలపై చర్చించాలన్న ఆసక్తిని ప్రదర్శించడం లేదు. పార్లమెంట్ ఉన్నదే ప్రజల సమస్యలపై చర్చించడానికి అన్న స్పృహ లేకుండా కాలాన్ని గడిపేశారు. పార్లమెంట్ సమావేశాలు మొక్కుబడిగా జరుగుతున్న వేళ..ఎంపిలను ఎన్నుకుని ఏం లాభం అన్న అనుమానం కలుగుతోంది. ఈ తరహా ప్రజాస్వామ్యం ఆందోళనకరం కాక మరోటికాదు. ప్రజలు అనేకానేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. రైతులు సమస్యలు ఎదుర్కొంటున్నారు. ధరల దాడితో సామాన్యులు అతలాకుతలం అవుతున్నారు. జిఎస్టీ పేరుతో బాదేస్తున్నారు. ఇవన్నీ ఎవరికి చెప్పుకోవాలి. ఎవరు వీటిని చర్చించి నిర్ణయిస్తారు. కేవలం పార్లమెంటుకు మాత్రమే చర్చించే అవకాశం ఉంది. కాబట్టి ఎంపిలు ఇప్పటినుంచి ఈ సమస్యలపై సిద్దంగా ఉండాలి. పార్లమెంటులో తమకు మెజార్టీ ఉందికదా అని అధికారపార్టీ సమస్యలపై ఇంతకాలం పెద్దగా చర్చకు పూనుకోలేదు. ఇంతకన్నా దారుణం ఉండదు. నిజానికి దేశంలో నేటికీ పంటల కొనుగోళ్లకు సంబంధించి స్పష్టమైన విధానాలు లేవు. మద్దతు ధరలకు సంబంధించి స్పష్టమైన విధానాలు లేవు. రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంటలను ఎలాగైనా కొనుగోలు చేసి... వాటిని ప్రజలకు చేర్చాలన్న విధానాలూ లేవు. పంటల కొనుగోళ్లకు సంబంధించి జాతీయ విధానం, ఆహార పంటల ఎగుమతుల విధానాలను అమలు చేయడం లేదని వ్యవసాయ నిపుణులు ఎప్పటినుంచో మొత్తుకుంటున్నారు. కందుల కొనుగోళ్లకు సంబంధించి ఇప్పటివరకు స్పష్టత లేదు. మార్క్‌ఫెడ్ రంగంలోకి దిగడంలేదు. ఇప్పటికే రైతులు పంటను అమ్మడానికి సిద్ధం చేశారు. ఓవైపు కందిపప్పు ధరలు అమాంతంగా పెరుగుతున్నా.. కందులకు ధరలు మాత్రం రైతులకు దక్కడం లేదు. మార్కెట్‌లో సామాన్యులకు పప్పుల ధరలు అందనంతగా పెరిగాయి. సాగుచట్టాలను బలవంతగా రుద్దేందుకు యత్నించిన కేంద్రం ..పంటల
కొనుగోళ్లకు సంబంధించి జాతీయ విధానాలను నేటికీ రూపొందించడంలేదు. నిజానికి సాగుచట్టాల్లో ఇవన్నీ పొందుపర్చి ఉంటే ఆందోళనలు జరిగి వుండేవి కాదు. ఏ రాష్ట్రంలో ఏ పంట పండుతుందో లెక్కలు వేయాలి. ఏపంట పండించాలో కూడా లెక్కలు వేయాలి. దేశానికి ఏ పంటలు అవసరమో ప్రణాళిక సిద్దం చేయాలి. కానీ అలా జరగగడం లేదు. పార్లమెంటులో ఇలాటి అత్యవసర సమస్యలపై సమగ్రంగా చర్చించడం లేదు. కేవలం ఎన్నికల కోసం పథకాలు చేపట్టడం, ఓటు బ్యాంక్‌ను సృష్టించడం వంటివాటి పైనే ప్రధానంగా దృష్టి సారిస్తున్నారు. ఈ దేశంలో అనుత్పాదక రంగాలను పెంచి పోషిస్తున్నారు. దుబారా ఖర్చులు చేస్తున్నారు. వీటి గురించి ఎవరు కూడా నిలదీయడం లేదు. బ్యాంకులను ముంచినోళ్లను.. కంపెనీలు పెట్టి రుణాలు ఎగ్గొట్టినోళ్లను వెనకేసుకుని వస్తున్న మోడీ ప్రభుత్వం రైతులకు సంబంధించి ఆమోదయోగ్య విధానాలను మాత్రం రూపొందించడం లేదు. పంటల కొనుగోళ్లను రాష్ట్రాలకు వదిలేయడం వల్ల ధాన్య సేకరణ అన్నది ఇప్పటికీ ఓ మిధ్యగా మారింది. మిర్చి,పత్తి, వరి తదితర పంటలకు సేకరణ విధానం లేక పోవడంతో రైతులు నష్టపోతున్నారు. పంటలు మార్కెట్‌కు తరలిస్తున్నా..గిట్టుబాటు ధరలు రావడం లేదు. ఈ దశలో వారివద్దనుంచి పంటలను కనీస మద్దతు ధరలకు కొనుగోళ్లు చేసేలా చర్యలు తీసుకోవాలి. వారిని ఆదుకునేందుకు ఎంత సాయం చేసినా దేశ అభివృద్దికి పునాది పడినట్లే. రైతుల్లో నైరాశ్యం నెలకొంటే దేశానికే ప్రమాదం. పంటలు పండించిన రైతులను ఆదుకునేందుకు కేవలం పంటలను మద్దతు ధరలు ఇచ్చి కొనుగోలు చేయాలని ఏటా ఆందోళనలు చేస్తున్నా, రోడ్డెక్కుతున్నా ప్రభుత్వాలకు చీమకుట్టినట్లు కూడాలేదు. మొన్నటికి మొన్న ఎపిలో మిర్చి ధరల కోసం రైతులు ఆందోళనకు దిగారు.
తమ పంటను కొనుగోలు చేయాలంటూ ఆందోళనలకు దిగడం పరిపాటే అన్న ధోరణిలో ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లుగా ఉంది. ధరలు పెరుగుతున్నా పండిన పంటను ప్రజలకు చేరువ చేయడంలో ప్రభుత్వం విఫలం అవుతోంది. సహకార సంఘాలు, మార్కెట్ కమిటీలు ఉన్నా లాభం లేదన్న పరిస్థితి ఏర్పడింది. సిసిఐ, మార్క్‌ఫెడ్ లాంటి సంస్థలు ఉన్నా న్యాయం జరగడం లేదు. ఇలా ఎంతకాలం రైతులు ఆందోళనలకు దిగాలో పాలకులు చెప్పాలి. ఇవన్నీ చెప్పుకోవడానికి వేదిక లేదు. చర్చిద్దామంటే పార్లమెంటులో అవకాశం ఇవ్వడం లేదు. అందువల్ల ప్రజలు పార్లమెంట్ చర్చలపై ఎంపిలను నిలదీయాలి. అప్పుడే పాలకులుగా ఉన్నవారు,ఓట్లు అడుగుతున్న వారు తప్పులు గుర్తిస్తారు. ప్రజలు కూడా తాయిలాలకు లొంగి ఓటేసినంత కాలం ఇలాంటి దౌర్భాగ్యపు పాలన తప్పదు.

# ఘనంగా కెనరా బ్యాంక్ గోల్డెన్ జూబ్లీ వేడుకలు.

**ఉదయం న్యూస్ ప్రతినిధి తిరుపతి జిల్లా**



కెనరా బ్యాంక్ గోల్డెన్ జూబ్లీ వేడుకలను తిరుచానూరు, కెనరా బ్యాంక్ బ్రాంచ్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తిరుపతి సర్కిల్ కార్యాలయం జనరల్ మేనేజర్ ఐ.పాండురంగ మిథంతయ్య మాట్లాడుతూ కెనరా బ్యాంక్ గోల్డెన్ జూబ్లీ వేడుకలలో పాలు పంచుకోవడం చాలా సంతోషకరంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. దేశం ప్రగతి పథంలో నడవడానికి కెనరా బ్యాంక్ ఎల్లవేళలా తన వంతు సేవలను అందిస్తోందని కొనియాడారు. బ్యాంకింగ్ రంగంలో అదునాతనమైన టెక్నాలజీని అందిపుచ్చుకొని ఎప్పటికప్పుడు ప్రజలకు మెరుగైన సేవలందించడంలో కెనరా బ్యాంక్ అగ్రగామిగా కోనసాగుతోందని కితాబిచ్చారు. సామాన్యులకు సైతం బ్యాంకింగ్ సేవలను అందించడంలో కెనరా బ్యాంక్ తనకంటూ ప్రత్యేకమైన ముద్రను వేసుకుందని కొనియాడారు. అంతకుముందు కెనరా బ్యాంక్ వారి పాత ఖాతాదారులను సన్మానించి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి సర్కిల్ కార్యాలయం డిప్యూటీ జనరల్ మేనేజర్ జి.నరసింహమూర్తి, డిప్యూటీ జనరల్ మేనేజర్, తిరుపతి సర్కిల్ కార్యాలయం రవీంద్ర కుమార్ అగర్వాల్, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ తిరుపతి రీజనల్ ఆఫీస్ టి.నాగరాజారావు,తిరుచానూరు బ్యాంక్ మేనేజర్ వెంకట సందీప్, తదితర బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

# పవిత్ర ఉపాసదీక్షల దినం రంజాన్ పండుగ.మాజీ మంత్రి స్వగృహంలో ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రిసింగిరెడ్డి నిరంజన్ రెడ్డి .

**ఉదయం న్యూస్ వనపర్తి.**



పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి
వారి స్వగృహంలో ముస్లిం మతపెద్దలను సోదరులను కలుసుకొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ రంజాన్, ఉగాది పండుగలు ఒకేరోజు రావడం శుభసూచకం అని ఇది మతసామరస్యానికి ప్రతీకంగా నిలుస్తుందని అన్నారు.
కె.సి.ఆర్ హయాములో ముస్లిం సోదరులకు ప్రత్యేక పథకాలు రంజాన్ తోఫా,షాది ముబారక్,మైనార్టీ సంక్షేమ పథకాలు చేసిన ఘనత కె.సి.ఆర్ ప్రభుత్వానిది అని అన్నారు. మైనార్టీ సంక్షేమ కోసం కృషి చేస్తానని మాజీ మంత్రి అన్నారు. మాజీ మంత్రి వెంట పాటు శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో గట్టు యాదవ్ వాకిటి శ్రీధర్ పి.రమేష్ గౌడ్, బండారు.కృష్ణ,ఉంగ్లం. తిరుమల్,కంచే రవి,ప్రేమ్ నాథ్ రెడ్డి, ,నీలం స్వామి ఎండి జోహార్ హుస్సేన్ , సూర్యవంశం
గిరి, చిట్యాల రాము ఇమ్రాన్ బిన్ అలీ, సునీల్ వాల్మీకి, భాషా, గులాం ఖాదర్ ఖాన్, ఏకే పాషా ,స్టార్ రహీం యుగంధర్ రెడ్డి, గాలిగల్ల క్రాంతి , బంగాలే రఘు, గాడుదుల మోహన్ , ఉల్లెం సంతోష్, తోట శ్రీను,ఖాదర్, ముని కుమార్, సాదిక్, ఖలీల్ , యూసుఫ్ , జావిద్ ,సర్ నవాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ముస్లీం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు.. బిఎండీ రఫీ,,ఎన్ సిద్ధీక్.

**ఉదయం న్యూస్ శిరివెళ్ల**

శిరివెళ్ల : పవిత్ర రంజాన్ మాసంలో కఠిన ఉపవాస దీక్షలు చేస్తూ దైవ చింతనతో కూడిన ప్రార్థనలు, జకాత్, ఫిత్రా వంటి దాన ధర్మాలు సమాజంలో సోదరభావాన్ని, పరమత సహనాన్ని నెలకొల్పిన శుభ సందర్భంగా ఆళ్లగడ్డ అసెంబ్లీ మరియు నంద్యాల పార్లమెంట్ పరిధిలోని భూమా అభిమానులకు తెలుగుదేశం పార్టీ శ్రేణులకు ముస్లిం మైనార్టీ ప్రజలందరికీ హృదయపూర్వక రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు .టిడిపి యువనేతలు లేనటువంటి బిఎండి రఫీ నంద్యాల అబూబకర్ సిద్దిక్ లు ఆళ్లగడ్డ శాసనసభ్యులు గౌరవనీయులైనటువంటి భూమా అఖిలప్రియ గారు భార్గవ్ రామ్ గారు భూమ జగత్ విఖ్యాత రెడ్డి గారిని కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బీఎండి రఫీ సిద్ధిక్ లు మాట్లాడుతూ ఖురాన్ అవతరించిన పవిత్రమైన మాసం, నెలరోజులు దైవప్రసన్నం కోసం అకుంఠితదీక్షతో ఉపవాసాలు ఉండిన మాసం, ప్రపంచమానవాళి శాంతి కోసం ప్రార్థనలు చేసిన ముస్లిం సోదర సోదరీమణులకు ఈద్ ఉల్ ఫిత్ర్ సందర్భంగా సకల మానవాళి ప్రేమ శాంతి సహనం సౌభాగ్యాలతో క్లాసిల్లాలని కోరుతూ మరొకసారి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు





# వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి

**ఉదయం న్యూస్ వనపర్తి**

ఆదేశానుసారం.ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్ .నేడు రంజాన్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని వనపర్తి జిల్లా కేంద్రంలో గోపాల్పేట్ రోడ్ లో ఈద్గా వద్ద ముస్లిం సోదరులకు పండగ శుభాకాంక్షలు తెలిపిన వనపర్తి నియోజకవర్గం సమన్వయకర్త లక్కాకుల సతీష్ వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్ .
మైనార్టీ సోదరులు నెల రోజులుగా కఠోర దీక్షతో ఉపవాస నుండి ఈ దీక్షను పూర్తి చేసుకొని ఈరోజు రంజాన్ పండుగ జరుపుకుంటున్న మైనార్టీ సోదరులందరికీ కాంగ్రెస్ పార్టీ తరఫునుండి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి తరఫునుంచి మైనార్టీ సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు ఈరోజు ఉగాది పండుగ మరియు రంజాన్ పండుగ ఒకటే రోజు వచ్చిన సందర్భంగా ఎంతో సంతోషంగా ఉంది కులమతాలకు అతీతంగా ఈ పండగలు జరుపుకోవడం జరుగుతుంది.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మైనార్టీ సోదరులు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కూసుమంచి లో పలువురు ముస్లిం సోదరుల ఇళ్లకు వెళ్లి రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థలు చైర్మన్ రాయల నాగేశ్వరరావు.

**ఉదయం న్యూస్ వనపర్తి**

రంజాన్ పండుగ సందర్భంగా కూసుమంచి లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు హఫీజ్, సీనియర్ పత్రిక విలేఖరి యమ్.డి.రాంజాన్ ఆలీ ఇంటికి వెళ్లిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు వారి కుటుంబాలకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. పండుగకు తనను ఆహ్వానించిన వారి ఇంటికి వెళ్లిన ఆయన వారు ఇచ్చిన విందు ఆరగించారు.రంజాన్ పండుగ ను ముస్లిం సోదరులు ఆనందంగా జరుపుకోవాలన్నారు. ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని వారు తెలిపారు...



ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం

# ప్రజలు చిరు వ్యాపారులకు సౌకర్యంగా ఉండేలా నిర్మాణాలు:

## రాజన్న ఆలయ అభివృద్ధి పనులకు టెండర్ పూర్తి

## ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

వేములవాడ ప్రతినిధి, ఉదయం న్యూస్



దాదాపు ఒక కోటి 36 లక్షల నిధులతో వీధి విక్రయ మార్కెట్ జోన్ సీసీ రోడ్డు, డ్రైనేజ్ నిర్మాణాలకు భూమి పూజ.హాజరైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
ప్రజలు చిరు వ్యాపారులకు సౌకర్యంగా ఉండేలా వేములవాడలో వీధి విక్రయ మార్కెట్ జోన్ నిర్మాణాలు చేపడుతున్నట్లు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. వేములవాడ పట్టణంలో 80 లక్షల రూపాయలతో నిర్మించనున్న వీధి విక్రయ మార్కెట్ జోన్ పనులకు, 56 లక్షల 50 వేల రూపాయలతో పట్టణంలోని 11,12 వార్డుల్లో నిర్మించనున్న సీసీ రోడ్లు, సీసీ డ్రైనేజీలు నిర్మాణానికి ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సోమవారం శంకుస్థాపన చేశారు.
ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. వేములవాడ పట్టణంలో ప్రజలకు అందుబాటులోకి బైపాస్ రోడ్డులో కూరగాయల మార్కెట్లో రూ. 80 లక్షలతో 68 కూరగాయల స్టాల్స్ నిర్మిస్తున్నావని తెలిపారు.
కలెక్టర్ సందీప్ కుమార్ ఝా చొరవతో ప్రజలు, మార్కెట్లో కూరగాయలు విక్రయిస్తున్న వారి కోరిక మేరకు నూతన నిర్మాణాలు చేపడుతున్నామని వివరించారు.
ఎండాకాలం, వర్షాకాలం ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా హైదరాబాద్ లాంటి పట్టణాల్లో ఉన్న విధంగా స్టాల్స్ నిర్మిస్తున్నామని విప్ తెలిపారు. వేములవాడలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పట్టణాన్ని తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. ఇందులో భాగంగానే ప్రజల అవసరాలకు అనుగుణంగా దుకాణాల సముదాయాలు, మార్కెట్ల నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. రూ. 56 లక్షల తో సీసీ రోడ్లు సైడ్ డ్రైన్ ల నిర్మాణం చేపట్టామని వెల్లడించారు. వేములవాడ పట్టణంలో ఉన్న 28 వార్డుల్లో ప్రతి వార్డులో రూ. 10 లక్షలతో కనీస అవసరాలను దృష్టిలో ఉంచుకొని పనులను చేపడతామని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ రాకేష్, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బద్వేల్‌లో ఘనంగా రంజాన్ వేడుకలు

బద్వేలు ఉదయం ప్రతినిధి






పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా బద్వేల్ పట్టణం స్థానిక సిద్ధపటం రోడ్డు లో ఉన్న ఈద్గా లో ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు జరుపుకున్నారు. 30 రోజుల ఉపవాసాల అనంతరం రంజాన్ పండుగను నేడు జరుపుకోవడం విశేషం. మత ప్రవక్త వారికి దైవ సందేశం అందించారు. అనంతరం వారు ఒకరికీ ఒకరు ఆలింగనం చేసుకొని రంజాన్ శు భాకాంక్షలు తెలియ జేసుకున్నారు.

# ముస్లిం సోదరులకు అల్లా మార్గ దర్శకం కావాలి

## మౌళి సాబ్ సద్దాం హుసేన్

కౌతాళం ఉదయం న్యూస్




ముస్లిం సోదరులు ప్రతి ఒక్కరు అల్లాహ్ మార్గదర్శకం కావాలని భక్తి భావంతో నడవాలని ప్రతిరోజు ఐదు పూటల నమాజ్ చేయాలనీ రంజాన్ పవిత్ర మాసంలో కఠిన ఉపవాసం చేస్తూ ఆకలి బాధలను తెలియ జేస్తూ పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్ష ఉండాలని మౌలి సాహెబ్ సద్దాం హుస్సేన్ పేర్కొన్నారు. సోమవారం ఈద్-ఉల్-ఫితర్ రంజాన్ శుభ సందర్భంగా ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు ప్రత్యేక ఫాతిహాలు నిర్వహించారు వారు మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు జగాత్. ఫిత్ర దాన ధర్మాలు చేస్తే పదింతాలు అల్లా ప్రార్థిస్తారని సూచించారు. రంజాన్ మాసంలో ప్రతి ఒక్కరు అల్లా మార్గంలో నడుస్తూ ఉపవాస దీక్ష చేస్తూ భగవంతుని వేడుకోవాలని తమ కష్టాలను దూరం చేస్తూ సుఖసంతోషాలు ఇవ్వాలని ప్రార్థించాలని కోరారు. ప్రత్యేక ఫాతిహాలు అనంతరం ఒకరినొకరు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.కుంటానుహల్. బాధినేహాల్, సులేకేరి, రౌడూర్ గ్రామాల్లో భక్తి శ్రద్ధలతో ముస్లిం సోదరులు రంజాన్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.

# రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన బాలయ్య బాబు

## కృతజ్ఞతలు తెలిపిన రహిమాన్ కుటుంబ సభ్యులు

కౌతాళం ఉదయం న్యూస్..




ముస్లిం మైనారిటీ ముఖ్య కార్యదర్శి. బాలయ్య సంఘానికి సభ్యులు తెలుగు దేశం పార్టీ నాయకులు అబ్దుల్ రహిమాన్ కుటుంబ సభ్యులకు నందమూరి బాలకృష్ణ రంజాన్ ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలియజేశారు. వారి కుటుంబ సభ్యులతో ప్రతి ఒక్కరికి చరవాణి లో రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. రహమాన్ కుటుంబ సభ్యులు ఆనందంతో సంతోషంతో ఉప్పొంగి పోయారు. పేరుపేరునా రంజాన్ శుభాకాంక్షలు తెలియజేయడంతో కుటుంబ సభ్యులందరికి కృతజ్ఞతలు తెలిపారు.

# టిడిపి సీనియర్ నాయకుడు బిగ్ బాస్ కు సన్మానం

బద్వేలు ఉదయం ప్రతినిధి




రంజాన్ పండుగ సందర్భంగా సోమవారం ఉదయం తెదేపా సీనియర్ నాయకులు,రాష్ట్ర మైనార్టీ ఆర్థిక కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ షేక్ మహబూబ్ బాషా( బిగ్ బాస్)ని ఘనంగా సత్కరించిన బద్వేలు మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ మాలపాటి సునీల్ కుమార్...

# ప్రభుత్వ బడికే "వందనం"!

ఉదయం న్యూస్



సామాజిక సమానత్వ సాధనకు సంక్షేమ పథకాలు ఉపకరించే మాట నిజమే అయితే రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు పనంగా పెట్టి ఎన్నికలను గెలవడానికి భారీ సంక్షేమ పథకాలు ప్రకటించి వాటి అమలుకు పిల్లి మొగ్గలు వేస్తున్నాయి. రాజకీయ పార్టీలు గత వైసిపి ప్రభుత్వం అమ్మబడి పథకాన్ని ప్రభుత్వ బడికి పోయే పిల్లలకే కాకుండా ,కార్పొరేట్ పాఠశాలలో చదివి విద్యార్థులకు వర్తింప జేసింది. ఆర్థిక లోటుతో నిధుల లేమితో ప్రకటించిన ఆ 15 వేలు కోతలతో షరతులతో వాయిదాలతో పాఠశాలల ముందు తల్లుల ధర్నాలతో అది సక్రమంగా నడవలేదు. పేదరికంతో తమ పిల్లలను బడికి పంపించకుండా కొందరు తల్లిదండ్రులు వారిని వ్యవసాయ కూలీలుగా, బాల కార్మికులుగా మారుస్తున్నారు.అలాంటివారికి ఇటువంటి పథకాన్ని వర్తింప చేయడంలో అర్థం ఉంది. కానీ ఆర్థిక పుష్టి కలిగి ప్రైవేటు పాఠశాలలకు పంపే తల్లులకు పిల్లలకు ఈ పథకాన్ని వర్తింపజేయడం నిర్థకం. గడిచిన ఐదేళ్ల ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయిందని గణాంకాలు చెబుతున్నాయి. దీనికి కారణం వైసీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇంగ్లీష్ మీడియం జీవో 117 తో పాటు ప్రైవేట్ పాఠశాలలకు అమ్మఒడి అమలు పరచడం ఇలా ప్రైవేటు పాఠశాలల్లో చదివే వారికి ఈ పథకం వర్తింపజేయడం వల్ల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య మరింత గా క్షీణించింది అని నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం బ్రాహ్మణ కొట్కూరు తెలుగుదేశం నాయకుడు మిలట్రీ సురేష్ మండిపడ్డారు. యోగ్యత, ఆయాయోగ్యత లను విస్మరించి సంక్షేమాన్ని పాఠశాలలో అమలు చేసే రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలోకి నెత్తి వేయబడుతుంది. ఏ సంక్షేమైనా బడుగులకు గొడుగు పట్టేదిగా ఉండాలి, కానీ కలవాడికి కండ పట్టేలా ఉండకూడదు. కూటమి ప్రభుత్వం తల్లికి వందనం అమలకు సిద్ధమవుతున్న నేపథ్యంలో పేదరికమే ఈ పథకానికి అర్హతగా ఉండాలి అంటే ప్రభుత్వ పాఠశాలలకు తమ పిల్లలను పంపే సభ్యులకు మాత్రమే ఈ పథకాన్ని వర్తింప చేయాలి. దీంతో ప్రభుత్వ విద్యార్థుల సంఖ్య పెరుగుతుంది. నిరుద్యోగుల, ప్రభుత్వ ఉద్యోగుల కల సహకారం అవుతుంది. రాష్ట్ర ఆర్థిక సంక్షోభాన్ని నివారించడమే కాకుండా రాష్ట్ర అభివృద్ధి పరుగులు పెడుతుందని మిలట్రీ సురేష్ కొనియాడారు.

# ఒంటిమిట్ట రామయ్య కల్యాణానికి రండి

- ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడుకు ఆహ్వాన పత్రిక అందించిన టీటీడీ చైర్మన్, ఈవో

బద్వేలు ఉదయం ప్రతినిధి



ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏప్రిల్ 11వ తేదీ నిర్వహించే స్వామివారి కల్యాణోత్సవానికి విచ్చేయాలని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో జె. శ్యామలరావు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును ఆహ్వానించారు. తాడేపల్లిలోని ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రిని కలిశారు. బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను అందించారు.

# 'పి4'తో పేదరికం పోతుందా...!?


ఉదయం న్యూస్

రాష్ట్రంలో చాలా రోజుల నుంచి 'పి4'పై ప్రచారం జరుగుతోంది. ఇటీవల కాలంలో ముఖ్యమంత్రి 'చంద్రబాబునాయుడు' ఎక్కడకు వెళ్లినా దీని గురించే ప్రస్తావిస్తున్నారు. దీంతో చాలా మందికి దీనిపై ఆసక్తి నెలకొంది. కొద్దిగా ఆసక్తి ఉన్న వారు..దీనిపై ఒకొరినొకరు ప్రశ్నలు వేసుకుంటున్నారు. అసలు ఏమిటీ 'పి4' అని..అయితే..దీనికి ఈరోజు ముఖ్యమంత్రి 'చంద్రబాబు' వివరంగా సమాధానం చెప్పారు. 'పి4' అంటే 'పబ్లిక్', ప్రవేట్, పీపుల్,ప్రావర్టీ. ఈ నాలుగు పదాల కలయికతో ఒక కొత్త పథకం మొదలవబోతోంది. ప్రభుత్వ, ప్రవేట్ సంస్థలు, వ్యక్తులతో కలసి పేదరికంలో ఉన్న ప్రజలను పేదరికం నుంచి బయటకు తీసుకురావడం కోసం చేసే యత్నమే 'పి4'. దీని ద్వారా రాష్ట్రంలో పేదరికంలో మగ్గుతున్న దాదాపు 35 లక్షల మందిని పేదరికం నుంచి బయటకు తేవాలని ప్రభుత్వం ఆలోచిస్తుంది. సమాజంలో ఆర్థికంగా ఎదిగిన వారు, విదేశాల్లో ఉన్న వారి సహకారంతో రాష్ట్రంలో పేదరిక నిర్మూలన చేయాలనేది ప్రభుత్వం ఆలోచన. 'ఉగాది' రోజు ముఖ్యమంత్రి 'చంద్రబాబునాయుడు', ఉపముఖ్యమంత్రి 'పవన్ కళ్యాణ్', ఇతర మంత్రులతో కలసి ఈ పథకం వివరాలను వెల్లడిరచారు. అయితే..ఈ పథకాన్ని ఎలా అమలు చేయంబోతున్నారో..ముఖ్యమంత్రి తరువాత వెల్లడిస్తానని సభాసాక్షిగా చెప్పారు. అయితే..ప్రస్తుతం వెల్లడ్కెన వివరాల ప్రకారం పేదరికంలో ఉన్నవారిని ప్రభుత్వం, ప్రవేట్ వ్యక్తులు ఆదుకుని..వారిని పేదరికం నుంచి బయటకు తేవడమే లక్ష్యం. అయితే..ఈ పథకం అమలులో ఎవరినీ బలవంతం చేయరు. సమాజంలో ఆర్థికంగా బలోపేతం అయిన వారు..వారంత వారే స్వచ్ఛందంగా వచ్చి సహాయం చేయడం.

ముఖ్యమంత్రి 'చంద్రబాబునాయుడు' ఈ పథకంతో 2047 నాటికి రాష్ట్రంలో పేదలే లేకుండా చేస్తామని చెబుతున్నారు. అయతే..ఆయన ఆలోచనలు ఉన్నతమైనవే. అయితే ఇది ఎంతవరకు సాధ్యం అవుతుందో తెలియదు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన దగ్గర నుంచి ప్రతి ప్రభుత్వం తమ లక్ష్యం పేదరికం రూపు మాపటమే..లక్ష్యమని చెబుతూ వస్తున్నాయి. దేశాన్ని సుధీర్ఘంగా పాలించిన 'కాంగ్రెస్', ఇటీవల కాలంలో వరుసగా అధికారంలో ఉంటోన్న 'బిజెపి' , గతంలో అధికారంలో ఉన్న 'జనతాదళ్' పార్టీలు..ఇవన్నీ పేదలను ఉద్దరిస్తామనే చెప్పాయి. కానీ ఆచరణలో మాత్రం విఫలం అయ్యాయి. దేశంలో ఇప్పటికీ తినడానికి తిండిలేని వారు ఎందరో..? ఎెక్కాడి తే కానీ..డొక్కాడని వారు..ఎందరో...? ఒకపూట తింటే..రెండోపూట ఏమిటో..అనే వారు ఎందరో..? ప్రభుత్వం ఇచ్చే బియ్యం, గోధుమల కోసం ఇప్పటికీ క్యూలు కట్టేవారెందరో..? దేశంలో ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా..ఎంత మంది గొప్ప నాయకులు ప్రధానులు అయినా..పేదల బతుకుల్లో మార్పురాలేదన్నది పచ్చి నిజం. ఉన్నవాడు..మరింత ఉన్నవాడుగా మారిపోతుంటే..పేదవాడు..మరింతగా పేదరికంలో కూరుకుపోతున్నాడు. ఇటువంటి పరిస్థితుల్లో రాష్ట్రంలో పేదరికం రూపుమాలనే ముఖ్యమంత్రి లక్ష్యం ఉన్నతమైనదే. అయితే..ఆచరణలో అది సాధ్యం అవుతుందా..? అనే ప్రశ్న పలువర్గాల నుంచి వస్తోంది. ఉన్నవాడు..మరింతగా పేదవాడ్ని దోచుకుంటున్నాడే కానీ..పేదరికాన్ని రూపుమాలని చూడడం లేదు. ఇప్పుడు ముఖ్యమంత్రి చెబుతోన్న 'పి4' ప్రకారం ప్రభుత్వం తన వంతుగా..సంక్షేమపథకాలను ప్రకటించి.. వారికి అందిస్తుంది. లేదా వారి ఎకౌంట్లలో మరిన్ని సొమ్ములు వేస్తుంది. లేదా..మరింతగా బియ్యం, ఇతర నిత్యావసర వస్తువులు అందిస్తుంది. అంతే కానీ..నిర్ధిష్టంగా పేదరికాన్ని రూపుమాపే చర్యలు ఏమీ తీసుకోదు. అదేవిధంగా ప్రవేట్ సంస్థలు తమ లాభాలను వదులుకుని వారు పేదవారికేమీ సహాయం చేయరు. ఒకప్పుడు వందలకోట్ల వ్యాపారాలు చేసే వ్యాపారస్తులు ఇప్పుడు లక్షల కోట్లకు ఎలా ఎగబాకాలో ఆలోచిస్తారే కానీ..వారు..పేదల కోసం ఎందుకు ఆలోచిస్తారు. ఒకవేళ వాళ్లు వారి కోసం ఆలోచించారంటే..దాని వెనుక వారి వ్యాపార ప్రయోజనాలు తప్పక ఉంటాయి. వారి వ్యాపార ప్రయోజనాలు ఉన్నాయంటే..అవి తప్పకుండా పేదలకు హాని చేసేవే. వారిని మరింతగా పేదరికంలోకి నెట్టేవే. ఈ ప్రవేట్ సంస్థలు కార్పొరేట్ రెస్పానిబులిటీ కింద కొన్ని నిధులను కేటాయిస్తున్నాయి. అయితే..ఇప్పుడు అవి తాము పేదలకు భారీగా నిధులు కేటాయిస్తున్నాం కాబట్టి తమకు ప్రభుత్వం నుంచి మరిన్ని మేళ్లు చేయాలని, నిధులు కేటాయించాలని, సబ్సీడీలు ఇవ్వాలని డిమాండ్ చేస్తాయి. దీని ద్వారా మళ్లీ పేదలకే నష్టం. తమ లాభాలను తగ్గించుకుని ఇవి పేదలకు మేలు చేసే అవకాశమే లేదు. అయితే..కొందరు ప్రవేట్ వ్యక్తులు, విదేశాల్లో ఉన్నవారు, దేశంలో మంచి మనస్సు ఉన్నవారు..ఈ పథకం కింద కొంత సొమ్ములను ఖర్చు చేయవచ్చు. మొత్తం మీద చూస్తే..ముఖ్యమంత్రి ఆలోచనలు ఉన్నతంగా ఉన్నా..అమలులో అవి ఎంత వరకు ఫలితాలను ఇస్తాయో చూడాలి.

# తెలంగాణ రాష్ట్ర ప్రజలకు మరియు ముస్లిం సోదరీ సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు.తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు .

ఉదయం న్యూస్ వనపర్తి.



రంజాన్ మాసం సమర్పణ, త్యాగం, ప్రేమ, మానవతా విలువలను ప్రదర్శించే పవిత్ర కాలం. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, ప్రత్యేకంగా ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్ర భట్టి విక్రమార్క మల్లు హర్షం వ్యక్తం చేశారు.రంజాన్ నెల ఎంతో పవిత్రమైనది. ఇది ఉపవాస దీక్ష, ప్రార్థనలు, దానం, పరస్పర సహకారానికి ప్రతీక. ఈ నెలలోని ఉపవాసం కేవలం భౌతిక నియంత్రణ మాత్రమే కాకుండా, మనసును పరిశుద్ధం చేసుకునే ఒక మహత్తర సాధనం. మానవతా విలువలను, సామాజిక సమగ్రతను పెంపొందించేందుకు రంజాన్ మాసం మనకు గొప్ప సందేశాన్ని అందిస్తోంది.ఈ ప్రత్యేక రోజున, తెలంగాణ రాష్ట్రం సమగ్ర అభివృద్ధి చెందాలని, ప్రజలంతా ఐక్యతతో, సౌహార్దంతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. ప్రేమ, సానుభూతి, సహనం, దాతృత్వం వంటి విలువలను పెంపొందించుకునేందుకు రంజాన్ ఒక గొప్ప అవకాశం.తెలంగాణ ప్రభుత్వం మతసామరస్యాన్ని, సామాజిక ఐక్యతను కొనసాగించేందుకు కట్టుబడి ఉందని భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు కలిసికట్టుగా ఉంటూ, రాష్ట్రాభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు. ఈ పవిత్ర పర్వదినం అందరికీ శాంతి, ఆనందం, సుఖసంతోషాలు అందించాలని, రాష్ట్ర ప్రజలందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



## నేను మలయాళం నేర్చుకుంటున్నా: ప్రియాంక గాంధీ



తాను మలయాళం నేర్చుకుంటున్నానని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా పేర్కొన్నారు. వయనాడ్ ఎన్నికల ప్రచారం సమయంలో మాజీ సీఎం ఏకే ఆంటోనీ తనకు ఓ సూచన చేశారని అన్నారు. వయనాడ్ ప్రజలకు దగ్గరవ్వాలన్నా.. వారి కష్టాలు తెలుసుకోవాలన్నా.. అక్కడి ప్రజల మాతృభాష నేర్చుకోవాలని ఆయన చెప్పారన్నారు. నాటి నుంచి ఓ టీచర్‌ను పెట్టుకొని మరీ తాను మలయాళం నేర్చుకుంటున్నానని.. ప్రస్తుతం కొంత వరకు మాట్లాడగలుగుతున్నానని తెలిపారు. వయనాడ్‌లోని వడక్కనాడ్ ప్రాంతంలోని గిరిజన స్థావరంలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆమె పాల్గొని, ప్రసంగించారు. తన నానమ్మ, దివంగత ప్రధాని ఇందిరా గాంధీకి గిరిజన సమాజం పట్ల ఎంతో గౌరవం ఉండేదని గుర్తు చేసుకున్నారు. గిరిజనలు పాటించే సామరస్య జీవన విధానం, అడవికి ఇచ్చే గౌరవం గురించి ఆమె తరచూ తమకు చెప్పేవారన్నారు. గిరిజనులను కలిసినప్పుడు వారు ఏదైనా బహుమతి ఇస్తే.. దాన్ని ఎంతో జాగ్రత్తగా ఆమె దాచుకునే వారని చెప్పారు. ప్రస్తుతం మ్యూజియంగా ఉన్న ఆమె ఇంటిని సందర్శిస్తే నేటికీ అటువంటి ఎన్నో వస్తువులను అక్కడ చూడొచ్చని పేర్కొన్నారు.

## అమెరికా పర్యటనకు రాహుల్ గాంధీ!

కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అమెరికా పర్యటనకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఈ మేరకు పార్టీ వర్గాలు వెల్లడించినట్లు ఆంగ్ల మీడియాల్లో కథనాలు వస్తున్నాయి. ఆ కథనాల ప్రకారం.. ఏప్రిల్ 19 నుంచి రాహుల్ అగ్రరాజ్యంలో పర్యటిస్తారు. ఈసందర్భంగా ఆయన బ్రౌన్ యూనివర్శిటీని సందర్శిస్తారు. బోస్టన్‌లో ప్రవాస భారతీయులతోనూ ఆయన భేటీ అయ్యే అవకాశం ఉంది. అయితే, ఆయన యూఎస్‌లో ఎన్ని రోజులు పర్యటిస్తారనేది తెలియదు. అంతేకాక.. దీనిపై పార్టీ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన లేదు.

## పాక్‌లో విస్తృతంగా మైనారిటీలపై దాడులు: జైశంకర్



కేంద్ర విదేశాంగ మంత్రి జైశంకర్ పాకిస్థాన్‌పై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పాక్‌లో మైనారిటీలపై విస్తృతంగా దాడులు జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. భారత్ వాటిని నిశితంగా పరిశీలిస్తోందని.. ఆ దాడులను అంతర్జాతీయ సమాజం దృష్టికి తీసుకెళ్తామని వెల్లడించారు. పార్లమెంటు సమావేశాల్లో భాగంగా ప్రసంగిస్తూ జైశంకర్ ఈ వ్యాఖ్యలు చేశారు. పాకిస్థాన్‌లో హిందువులు సహా ఇతర మైనారిటీలపై జరిగిన తాజా దురాగతాల గురించి పేర్కొంటూ.. 2025 ఫిబ్రవరిలో హిందువులపై 10, సిక్కులపై 3 కేసులు నమోదయ్యాయని అన్నారు. ఇతర మైనారిటీల పైనా కేసులు ఉన్నట్లు తెలియజేశారు. అక్కడి హిందువులను బలవంతంగా మతం మార్పించడానికి కూడా ప్రయత్నిస్తున్నారని అన్నారు. ఈ కేసులను అంతర్జాతీయ స్థాయిలో పరిశీలిస్తామన్నారు. పాకిస్థాన్ ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పిస్తున్న అంశాన్ని ఐక్యరాజ్య సమితిలోని భారత ప్రతినిధులు లేవనెత్తారని అన్నారు. ఈ చర్యలతో ఆ దేశం ప్రజాస్వామ్య, మానవ హక్కుల విలువలను ఉల్లంఘిస్తోందని వారు పేర్కొన్నారని తెలిపారు.

## కుణాల్ కామ్రాకు ముందస్తు బెయిల్ మంజూరు



కోల్‌కతా: స్టాండప్ కమెడియన్ కుణాల్ కామ్రాకు మద్రాస్ హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. మహారాష్ట్ర డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ శిందేపై ఇటీవల కుణాల్ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదం కావడంతో ఆయనపై పలు కేసులు నమోదైన విషయం తెలిసిందే. దీంతో తనను అరెస్టు చేయకుండా ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోరుతూ మద్రాస్ హైకోర్టును ఆశ్రయించగా.. ఏప్రిల్ 7వరకు మధ్యంతర ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. కుణాల్ తన షోలో ప్రత్యేకంగా ఎవరినీ ప్రస్తావించలేదని అతడి తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. అయితే, ఈ కేసులు మహారాష్ట్రలో నమోదైనప్పటికీ కుణాల్ తమిళనాడులోని విల్లుపురానికి చెందిన వ్యక్తి కావడంతో మద్రాసు హైకోర్టును ఆశ్రయించినట్లు సమాచారం.

## మీ అందరికీ జీరో బిల్లులు వస్తున్నాయా రైతు భరోసా డబ్బులు వచ్చాయా

ఉదయం న్యూస్ వనపర్తి



వంట గ్యాస్ సబ్సిడీ డబ్బులు పడుతున్నాయా ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరుతెన్నులు గురించి మధిర నియోజకవర్గం ఎర్రుపాలెం మండలం కాచవరం గ్రామస్తులతో ముచ్చటించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క .ఉగాది పండుగ నాడు గ్రామంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క .ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో లబ్ధి పొందుతున్నామని హర్షం వ్యక్తం చేసిన కాచవరం గ్రామస్తులు.







# భూ ప్రళయంతో మయన్మార్, థాయ్‌లాండ్ విలవిల..

భారీ భూకంపం ధాటికి మయన్మార్, థాయ్‌లాండ్ విలవిల్లాడుతున్నాయి. నిమిషాల వ్యవధిలో సంభవించిన వరుస భూకంపాల తీవ్రతతో మయన్మార్‌లో మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. ఈ రెండు దేశాల్లో మృతుల సంఖ్య ఇప్పటివరకు 186కి చేరినట్లు సమాచారం. ఒక్క మయన్మార్‌లోనే 181 మరణాలు నమోదు కాగా.. థాయ్‌లాండ్‌లో ఐదుగురు మృత్యువాత పడినట్లు తెలుస్తోంది. శిథిలాల కింద చిక్కుకొని వందలాది మంది గాయపడటంతో.. మృతుల సంఖ్య భారీగా ఉండే అవకాశం ఉంది. కూలిన ఎత్తైన భవనాల కింద చిక్కుకొని హాహాకారాలు చేస్తున్నవారిని రక్షించేందుకు సహాయక చర్యలను ముమ్మరం చేశారు.

బ్యాంకాక్‌లోని ప్రతి భవనాన్ని భద్రత దృష్ట్యా తనిఖీ చేయాల్సి ఉంటుందని థాయ్‌లాండ్ ప్రధాని పేటోంగ్టార్న్ షినవత్ర అన్నారు. పరిస్థితిని పర్యవేక్షించి, సహాయక చర్యలు చేపట్టాలని ఆమె సంబంధిత సంస్థలను ఆదేశించారు. మయన్మార్, థాయ్‌లాండ్‌లలో భూకంపంతో క్షతగాత్రులైన వారికి చికిత్స అందించేందుకు ప్రపంచ ఆరోగ్య సంస్థ ముందుకొచ్చింది. దుబాయిలోని తన లాజిస్టిక్స్ హబ్‌ను సిద్ధం చేస్తున్నట్లు ప్రకటించింది. భూకంప ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలు తమ కుటుంబ సభ్యులతోపాటు సర్వం కోల్పోయి రోదిస్తున్న దృశ్యాలు అందరినీ కలచివేస్తున్నాయి.

మయన్మార్‌లోని నేపిడాలో వెయ్యి పడకల ఆస్పత్రి, మాండలే నగరంలో ఐకానిక్ వంతెన, పలుచోట్ల ఎత్తైన ఆలయాలు, గోపురాలు భూకంప తీవ్రతకు కుప్పకూలాయి. బ్యాంకాక్‌లోని నిర్మాణంలో ఉన్న ఎత్తైన వంతెన కూలడంతో 90 మంది గల్లంతైనట్లు థాయ్‌లాండ్ రక్షణ మంత్రి ప్రకటించారు. శుక్రవారం రిక్టర్ స్కేలుపై 7.7 తీవ్రతతో సంభవించిన భూకంపం ధాటికి మయన్మార్, థాయ్‌లాండ్‌లోని పలు భవంతులు కుప్పకూలిపోయాయి. మయన్మార్ రాజధాని నగరం నేపిడాలో ప్రధాన రహదారులు దెబ్బతిన్నాయి.

బ్యాంకాక్‌లో భూప్రకంపనలతో ఓ భారీ భవంతి పైఅంతస్తులో ఉన్న స్విమ్మింగ్ పూల్‌లోని నీరు కిందకు పడుతున్న దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. ప్రస్తుతం భూకంప ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. తాజా పరిస్థితుల నేపథ్యంలో థాయ్‌లాండ్‌లో ప్రధాని షినవత్ర అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. బ్యాంకాక్‌లో మెట్రో, రైలు సేవలను నిలిపివేశారు.

### 180 దాటిన మృతుల సంఖ్య!







# ముస్లిమ్ సోదరుల అభివృద్ధికి, సంక్షేమానికి కట్టుబడి ఉన్న ప్రభుత్వం

### ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి

### రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి టీజీ భరత్

### కర్నూలు నగరంలో రంజాన్ ప్రార్థనలో పాల్గొన్న మంత్రి టీజీ భరత్,జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

కర్నూలు, మార్చి 31ఉదయం న్యూస్

:ముస్లిమ్ సోదరుల అభివృద్ధికి, సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు..సోమవారం రంజాన్ పండుగ సందర్భంగా నగరం లోని పాత ఈద్గాలో జిల్లా కలెక్టర్, ముస్లిం సోదరులతో కలిసి మంత్రి టీజీ భరత్ ప్రార్థనలు చేశారు..అనంతరం మంత్రి, కలెక్టర్ ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముస్లిం సోదరులందరూ ఎంతో పవిత్రతతో, భక్తిశ్రద్ధలతో, ఆనందంగా జరుపుకుంటున్న పండుగ రంజాన్ అని పేర్కొన్నారు. వర్షాలు బాగా కురిసి, ప్రజలందరూ సుఖ



సంతోషాలతో ఉండాలని, ప్రజలకు ఎలాంటి సమస్యలు లేకుండా ఉండేలా దీవించాలని అల్లాహ్ ను ప్రార్థించానని మంత్రి తెలిపారు..నిన్న ఉగాది, నేడు రంజాన్ పండుగలు రావడం సంతోషం అని, కర్నూలు నగరంలో కుల,మతాలకు అతీతంగా అందరూ

అన్ని పండుగలను జరుపుకోవడం ఆనవాయితీ అని మంత్రి పేర్కొన్నారు.. ఇలా హిందూ, ముస్లిం భాయీ భాయీ నినాదానికి ప్రతీక కర్నూలు నగరం అని మంత్రి పేర్కొన్నారు.

త్యాగానికి ప్రతీక రంజాన్: జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషాత్యాగానికి ప్రతీక రంజాన్ అని, రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు క్రమశిక్షణ, ధార్మిక చింతన, నియమనిష్టలతో నెలరోజుల పాటు కఠోర ఉపవాస దీక్షతో అల్లాహ్ ను ఆరాధిస్తూ ఆధ్యాత్మిక జీవనం కొనసాగిస్తారనిజిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా పేర్కొన్నారు.. ఈరోజు రంజాన్ పండుగ జరుపుకుంటున్న సందర్భంగా జిల్లా ప్రజలందరికీ కలెక్టర్ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు..

# ఈ ఫుడ్స్ పిల్లలకి పెడితే ఎదుగుదల బాగుంటుందట..



ఎదిగే పిల్లలకి పోషకాహారం చాలా మంచిది. అప్పుడే వారు ఎదుగుదల బాగుంటుంది. అయితే, ఏ వయసులో ఏ ఫుడ్ పెట్టాలి. దీని వల్ల కలిగే లాభాలు ఏంటో పూర్తి వివరాలు ఏంటో తెలుసుకోండి.

పిల్లలు పెరిగేకొద్దీ వారు ఘనమైన ఆహారాన్ని బాగా నమిలి తినాలి. ఐదు సంవత్సరాల తర్వాత, వారి ఆహారంలో పిండి పదార్థాలు, పండ్లు, కూరగాయలు, ప్రోటీన్స్, పాలు, పాల పదార్థాలు ఇవ్వాలి. పిల్లల బ్రెయిన్‌కి ఆరోగ్యకరమైన కొవ్వులు, ఎముకలకి కాల్షియం, కూరగాయలు, అన్ని విటమిన్లు, ఖనిజాలు అవసరం. అందుకే వీటిని అందించాలి.

గుడ్లు.. గుడ్డులో 6 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. ఇది విటమిన్ డి, విటమిన్ బి12, ఐరన్ కూడా అందిస్తుంది. గుడ్లు పిల్లల బ్రెయిన్ డెవలప్‌మెంట్‌కి సాయపడే ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ కలిగి ఉంటాయి. ఫ్యాట్ పెరుగుతుందని భయపడాల్సిన అవసరం లేదు. సంతృప్త, ట్రాన్స్ ఫ్యాట్స్ గుడ్ల కంటే చెడు కొలెస్ట్రాల్‌ని పెంచుతాయి.

ఇది పిల్లలకి బెస్ట్ బ్రేక్‌ఫాస్ట్ అని చెప్పొచ్చు. అయితే, ఏడాది లోపు ఉన్నవారికి గుడ్లు వద్దని డాక్టర్స్ చెబుతుంటారు. అయితే, 2020 అమెరికన్ అకాడమీ ఆఫ్ అలర్జీ ఆస్తమా ఇమ్యునాలజీ పిల్లలకి సాలిడ్ ఫుడ్ ఇచ్చే టైమ్‌లో గుడ్లు ఇవ్వొచ్చు. దీని వల్ల ఫుడ్ అలర్జీలు నివారిస్తాయి.

స్వీట్ పొటాటో.. శిశువుకి 6 నెలల వయస్సు ఉన్నప్పుడు స్వీట్ పొటాటో ఇవ్వొచ్చు. 16 నెలల వయసులో కూడా వారు తినడానికి ఇష్టపడతారు. %ఖూణూూ% ప్రకారం, విటమిన్ ఎ, ఫైబర్, పొటాషియంని తయారు చేయడానికి బాడీకి ఉపయోగపడే బీటా కెరోటిన్, పొటాషియం తగినంతగా తీసుకోవడం వల్ల ఫ్యూచర్‌లో పిల్లలని ఆరోగ్యంగా ఉంచడానికి సాయపడుతుంది. దీనిని ఉడకబెట్టి తినిపించడం మంచిది. ఎముకల్లో బలాన్ని పెంచడంలో సాయపడుతుంది. ఇందులో కాల్షియం, విటమిన్ డి పుష్కలంగా ఉంటాయి. ప్రకారం, 8 ఔన్స్ మొత్తం ఆవు పాలలో విటమిన్ ఫాస్పరస్, పొటాషియం ఎక్కువగా ఉంటాయి. 8 గ్రాముల ప్రోటీన్ కూడా ఉంటుంది. సంవత్సరంలోపు పిల్లలకు ఆవుపాలు ఇవ్వొద్దు. 2 సంవత్సరాల వయస్సు వరకూ పాలు ఇవ్వడం మంచిది. కానీ, సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ ప్రకారం, రోజుకి 16 ఔన్సుల కంటే తక్కువగా ఉంచండి.పాలు తక్కువ మొత్తంలో ప్రోటీన్స్, తక్కువ స్థాయిలో విటమిన్స్, కాల్షియం, విటమిన్ డి వంటి ఖనిజాలను కూడా అందిస్తుంది. సోయా పాలలో ప్రోటీన్లు ఎక్కువగా ఉంటాయి. ఇందులో కాల్షియం, విటమిన్ డి పుష్కలంగా ఉంటుంది. ఇలాంటి ఫుడ్స్ పిల్లలకి పెట్టడం వల్ల పిల్లల ఎదుగుదలకి హెల్ప్ చేస్తాయి. అదే విధంగా, ఇలాంటి ఫుడ్స్ పెట్టే ముందు డాక్టర్ సలహాతో ఇవ్వడం మంచిది. దీని వల్ల పిల్లలకి ఎలాంటి సమస్యలు రాకుండా ఉంటాయి.

# శీతాకాలం దుంప కూరగాయల తింటే..





శీతాకాలం ఇమ్యూనిటీని బలంగా ఉంచుకోవడానికి.. కొన్ని దుంప కూరలు మన డైట్‌లో చేర్చుకోవాలని నిపుణులు చెబుతున్నారు. శీతాకాలం ఈ దుంప కూరగాయుల తింటే.. ఇమ్యూనిటీ పెరుగుతుంది, అనారోగ్యాలకు చెక్ పడుతుంది..! దుంప కూరలు అనగానే మనకు ముందుగా బంగాళదుంపే గుర్తొస్తుంది. ఆలానూ కాదు.. దుంప కూరల ఫ్యామిలీలో చాలానే కూరగాలు ఉన్నాయి. దుంప కూరలు అంటే మొక్క అడుగుభాగంలో భూగర్భంలో పెరిగేవి. ఉల్లిపాయలు, సెలెరీ రూట్, బీట్రూట్, క్యారెట్లు, పార్స్నీ, చిలగడదుంపలు, బంగాళదుంపలు ,అల్లం, పసుపు ఈ లిస్టోకి వస్తాయి. దుంపలు భూభాగంలో ఉండి.. మిగిలిన మొక్కకు ఆహారం ఇవ్వడానికి నీరు, పోషకాలు గ్రహిస్తాయి. ఈ దుంప కూరలు మనం తీసుకున్నప్పుడు.. ఆ పోషకాలు మన శరీరానికి అందుతాయి. దుంప కూరల్లో మన శరీరానికి అవసరమైన విటమిన్లు, మినరల్స్, డైటరీ ఫైబర్ అధికంగా ఉంటుంది. ఈ పోషకాలు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. శీతాకాలం అనారోగ్యాల నుంచి రక్షణ పొందడానికి ఈ కూరగాయలు సహాయపడతాయి. దుంప కూరగాయల్లోని యాంటీఆక్సిడెంట్లు.. రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. శీతాకాలం ఎక్కువగా ఎటాక్ చేసే ఇన్ఫెక్షన్లు, జలుబు, ఫ్లూ వంటి అనారోగ్యాల నుంచి మనల్ని కాపాడతాయి. శీతాకాలం మన డైట్ ఎలాంటి దుంప కూరలు చేర్చుకోవాలో ఈ స్టోరీలో చూద్దాం.

క్యారెట్.. క్యారెట్‌లో ఎ, సి, కె, బి విటమిన్లు, ఐరన్, క్యాల్షియం, పొటాషియం వంటి పోషకాలు ఉంటాయి. క్యారెట్‌లో యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. క్యారెట్‌లోని బీటా కెరోటిన్ కంటి చూపును ప్రోత్సహిస్తుంది. విటమిన్ సి రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తుంది, ఇన్ఫెక్షన్ల నుంచి శరీరాన్ని రక్షిస్తుంది. ఫైబర్ జీర్ణక్రియకు మేలు చేస్తుంది. క్యారెట్‌లోని విటమిన్ సి, బీటాకెరోటిన్ చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడమే కాకుండా మెరిసేలా చేస్తాయి.

చిలగడదుంప.. చిలగడ దుంపల్లో బీటా-కెరొటిన్, విటమిన్-ఈ, సి, బి-6, పొటాషియం, ఐరన్ పుష్కలంగా ఉంటాయి. ఇందులో ఉండే కెరొటినాయిడ్స్, విటమిన్ ఏ వంటివి కంటిచూపుని మెరుగుపరుస్తాయి. వ్యాధినిరోధక శక్తి పెంపొందిస్తాయి. యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీరాడికల్స్‌తో పోరాడి వృద్ధాప్య ఛాయల్నీ తగ్గిస్తాయి. దీనిలోని పోషకాలు రోగ నిరోధక వ్యవస్థకు కీలకమైన తెల్లరక్తకణాల ఉత్పత్తికి సాయపడతాయి.

టర్నిప్స్.. టర్నిప్‌లలో కేలరీలు తక్కువగా ఉంటాయి, ఫైబర్, విటమిన్ సి, పొటాషియం వంటి పోషకాలు అధికంగా ఉంటాయి. ఇవి జీర్ణక్రియలో సహాయపడతాయి, రోగనిరోధక శక్తిని పెంచుతాయి, శరీరంలో మంటను తగ్గించడానికి సహాయపడతాయి. బరువు తగ్గాలనుకునేవారు.. వారి డైట్‌లో ఇవి కచ్చితంగా చేర్చుకోవాలి. పార్స్నిప్స్‌లో ఫైబర్, విటమిన్ సి, కె అధికంగా ఉంటాయి. ఫోలేట్ వంటి పోషకాలు ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి, రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి, కంటి చూపును మెరుగుపరుస్తాయి. బీట్‌రూట్.. బీట్‌రూట్‌లో నైట్రేట్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి ఎక్కువ సమయం పాటు శక్తినిస్తాయి. ఈ దుంపలో ఐరన్ ఎక్కువ మోతాదులో ఉంటుంది. ఇది రక్త హీనత రాకుండా చూస్తుంది. బీట్‌రూట్ రసం చక్కటి డిటాక్స్‌లా పనిచేస్తుంది. కడుపు లోని ఆమ్లాలను క్రమబద్ధీకరించి జీర్ణక్రియ సాఫీగా సాగేలా చూస్తుంది.

# ఆయాసం ఎక్కువగా వస్తుందా..?



క్రానిక్ అబ్స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్ భారతదేశంలో మరణాలకు రెండవ ప్రధాన కారణం. దేశంలో కనీసం 50 మిలియన్ల మంది ప్రజలను క్రానిక్ అబ్స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్ ప్రభావితం చేస్తుంది. ఇది ఊపిరితిత్తుల వాయుమార్గాలను (ట్యూబ్స్), ఊపిరితిత్తుల పరేన్చైమా (కణజాలం) ప్రభావితం చేసే వ్యాధి. ఇందులో ఊపిరితిత్తులు మనకు అవసరమైనంత గాలిని లోనికి తీసుకోలేవు. రెండు రకాలు ఉంటుంది.. ఎంఫెసీమా. ఇందులో ఊపిరితిత్తుల లోపలి కణజాలం క్షీణిస్తుంది.

2. క్రానిక్ బ్రాంకైటిస్. ఇందులో శ్వాసమార్గాలు చికాకుకు గురవుతాయి. వాపు లక్షణాలూ కనిపిస్తాయి. సీవోపీడీ బారినపడ్డ చాలామందిలో ఇవి రెండూ కలిసే ఉంటాయి. క్రానిక్ అబ్స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్ రావడానికి.. స్మోకింగ్ ప్రధాన కారణం. సీవోపీడీ బాధితుల్లో సుమారు 25% మంది పొగతాగనివారే. ఇతరులు వదిలిన పొగను పీల్చటం కూడా సీవోపీడీకి దారితీయొచ్చు. వయసు, లింగ భేదం, చేసే పని, నివసించే చోటు వంటివీ దీనికి కారణాలు కావొచ్చు. ఇది మహిళల్లో, 40 ఏళ్లు పైబడినవారిలో ఎక్కువగా కనిపిస్తుంటుంది. రసాయనాల పొగలు, దుమ్ము వంటి వాటికి ఎక్కువకాలం ప్రభావితం కావటంతోనూ ముప్పు పెరగొచ్చు. గాలి కాలుష్యం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో నివసించేవారి ఊపిరితిత్తుల్లో ఎంఫెసీమా మాదిరి లక్షణాలు కనిపిస్తున్నట్టు అధ్యయనాలు చెబుతున్నాయి.

ఈ లక్షణాల కనిపిస్తాయ్.. వల్ల వ్యక్తులకు ఊపిరి ఆడకపోవడం, ఊపిరితిత్తుల నుంచి శ్లేష్మం ఎక్కువగా ఉత్పత్తి అవ్వడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. మొదట్లో కాస్త కష్టమైన పనులు (వేగంగా నడవటం వంటివి) చేసినప్పుడు ఆయాసం వస్తుంటుంది. ఆ తర్వాత అలవాటులేని పనులు (మెట్లు ఎక్కటం వంటివి) చేసినప్పుడు శ్వాస కష్టమైపోతుంటుంది. అనంతరం చిన్న చిన్న పనులు, రోజువారీ పనులు (స్నానం, తల దువ్వుకోవటం వంటివి) చేసుకోవాలన్నా ఆయాసం వేధిస్తుంది. చాలామంది వయస్సు మీద పడిన తర్వాత.. సమస్య ఎదురవుతుంది. ఈ లక్షణాలను ఆస్తమాగా అనుకుని నిర్లక్ష్యం చేస్తారు. సీవోపీడీలో ముఖ్యమైన లక్షణం దగ్గు. కళ్లె కూడా పడుతుంది. నిర్ధరణ.. సీవోపీడీ నిర్ధరణకు ప్రధాన పరీక్ష స్పైరోమెట్రీ. ఇందులో ఒక గొట్టంలోకి గాలిని ఊదాల్సి ఉంటుంది. దీంతో ఊపిరితిత్తుల సామర్థ్యం బయటపడుతుంది. కొందరికి ఎక్స్‌రే, స్కానింగ్, రక్త పరీక్షల వంటివీ అవసరమవ్వచ్చు. జబ్బు తీవ్రతను గుర్తించటానికివి ఉపయోగపడతాయి. చికిత్స.. సీవోపీడీని నయం చేసే చికిత్సలేవీ లేవు. కానీ జబ్బు త్వరగా ముదరకుండా చూసుకోవచ్చు. శ్వాస మార్గాలను విప్పార్చే, వాపు ప్రక్రియను తగ్గించే మందులతో శ్వాస తీసుకోవటం తేలికవుతుంది. పనులు హాయిగా చేసుకోవటానికి వీలవుతుంది. సమస్య తీవ్రమైనవారికి ఆక్సిజన్ చికిత్స అవసరం.

# చలిలోనూ చర్మం మెరుస్తుంది

చలికాలంలో చర్మ సౌందర్యాన్ని కాపాడుకోవడం చాలా ముఖ్యం. కానీ, ఈ టైమ్‌లోనే ఎక్కువ చర్మ సమస్యలు వస్తుంటాయి. అవి రాకుండా ఉండాలంటే కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. వీటి వల్ల చర్మ సమస్యలు చాలా వరకూ దూరమవుతాయి. చలికాలంలో చర్మ సమస్యలు ఎక్కువగా ఉంటాయి. మన చర్మం ముందులా ఆరోగ్యంగా ఉండాలంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. చలికాలంలో పగుళ్ళు ఏర్పడతాయి. సబ్బుతో క్లీన్ చేసిన వెంటనే తెల్లగా తేలుతుంది. ముఖ్యంగా పెదాలు, అరచేతులు, పాదాల పగుళ్ళు ఏర్పడతాయి. కాబట్టి, చలికాలం మొదలవ్వగానే చర్మ సంరక్షణపై ఎక్కువ కేర్ తీసుకుంటే చర్మ పగుళ్ళు ఉండవు. అందుకోసం చర్మాన్ని కాపాడేందుకు కొన్ని టిప్స్ ఉన్నాయి.





పగిలిన పెదాలు.. చలికాలంలో నీరు ఎక్కువగా తాగాలి. అప్పుడే పెదాల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. ఎందుకంటే, మీ పెదాల చుట్టూ ఉన్న స్కిన్ డ్రైగా మారి పగిలిపోతుంది. ఇలాంటప్పుడు మీరు లిప్ స్క్రబ్‌లా వాడాలి. తర్వాత కావాలంటే లిప్‌స్టిక్ వేసుకోవచ్చు. స్క్రబ్ చేయకుండా లిప్‌స్టిక్ వేస్తే పెదాల దెబ్బతింటాయి. చలికాలంలో ముఖం డ్రైగా మారి మృతకణాలు పెరుగుతాయి. ఇలా కాకుండా ఉండాలంటే మాయిశ్చరైజర్‌ని రెగ్యులర్‌గా అప్లై చేయాలి. మీ చర్మ రకాన్ని బట్టి మాయిశ్చరైజింగ్ మాయిశ్చరైజర్‌ని వాడితే మీ చర్మం హైడ్రేటేడ్‌గా ఉండి పొడిగా మారదు. మిగతా సమయాల్లో కంటే ఈ టైమ్‌లో చాలా మంది వేడి నీటితో స్నానం చేస్తారు. కానీ, ఇలా ఎక్కువగా చలి నీటితో స్నానం చేస్తే చర్మం పొడిబారడమే కాకుండా చర్మ సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని. ఎందుకంటే, వేడి నీరు సహజ సిద్ధమైన నూనెని తగ్గిస్తుంది. దీని వల్ల చర్మంలో తేమ స్థాయి మునుపటిలా ఉండదు. ఇది మీ చర్మాన్ని కఠినంగా మారుస్తుందని చెప్పొచ్చు. చలికాలంలో మీ ముఖం, చేతులు మాత్రమే కాకుండా అరచేతులపై ఉన్న చర్మం కూడా ఊడిపోతుంది. ముఖ్యంగా కొంతమందికి అరచేతి చర్మం ముడతలు పడుతుంది. కాబట్టి, మీ చర్మాన్ని మృదువుగా ఉంచేందుకు హ్యాండ్ క్రీమ్ అప్లై చేయండి. ఇందుకోసం స్కిన్ స్పెషలిస్ట్‌ని కన్సల్ట్ చేయాలి. మాయిశ్చరైజర్.. చలికాలంలో చర్మ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి, మీకు మాయిశ్చరైజర్ కూడా అవసరమే. కాబట్టి స్నానం చేసిన తర్వాత, ఫేస్ వాష్ వాడాక చర్మానికి మాయిశ్చరైజర్ అప్లై చేయడం మర్చిపోవద్దు. మీ చేతులని టవల్‌తో క్లీన్ చేయండి. తర్వాత ఫేస్ సీరమ్, మాయిశ్చరైజర్, బాడీ లోషన్ రాయాలి.

# మైక్రోవేవ్‌లో వేడి కూడా చేయొద్దు



ఈ రోజుల్లో మైక్రోవేవ్ అవెన్ దాదాపు అందరి ఇంట్లోనూ ఉంటుంది. ఫుడ్ వేడి చేయడానికి, బేకింగ్, గ్రిల్ చేయడానికి, కొన్ని ఫుడ్స్ వండటానికి దీన్ని వాడుతుంటారు. మైక్రోవేవ్ అవెన్ వంట చాలా ఈజీగా అయిపోతుంది, మన టైమ్ కూడా సేవ్ చేస్తుంది. దీంతో చాలా మంది దీన్ని వాడుతున్నారు. అయితే, కొన్ని రకాల ఫుడ్స్ మైక్రోవేవ్ అవెన్‌లో వండకూడదని నిపుణులు అంటున్నారు.

ఫ్రీజ్ చేసిన మాంసం.. మనలో చాలామంది మాంసాహారాన్ని ఫ్రీజర్‌లో స్టోర్ చేసుకుంటూ ఉంటారు. అయితే ఇలాంటి చల్లటి పదార్థాల్ని అవెన్‌లో పెట్టి వేడిచేసుకోవడం, వండుకోవడం.. వంటివి చేస్తే అవి పదార్థాన్ని సమానంగా వేడి చేయలేవు. అక్కడక్కడా చల్లదనం అలాగే ఉండిపోతుంది. ఆ ప్రదేశంలో బ్యాక్టీరియా వృద్ధి చెందు తుంది. ఇది అనారోగ్యాల ముప్పును పెంచుతుంది. అలాగని గది ఉష్ణోగ్రత వద్ద ఉన్న మాంసాహారాన్ని అవెన్ కంటే స్టౌ మీదే వండుకోవడం వల్ల అందులోని పోషకాలు అంతగా తగ్గవని నిపుణులు అంటున్నారు.









అన్నం వండొద్దు.. అవెన్‌లో అన్నాన్ని వండితే.. అందులోని అనే బ్యాక్టీరియా అన్నాన్ని విషపూరితం చేసే ప్రమాదం ఉందంటున్నారు నిపుణులు. దీని కారణంగా.. అజీర్తి, ఇతర జీర్ణ సంబంధిత సమస్యలు ఎదురయ్యే ప్రమాదం ఉంది. మిగిలిపోయిన అన్నాన్ని కూడా మైక్రోవేవ్‌లో వేడి చేయడం మంచిది కాదని నిపుణులు అంటున్నారు.

ప్రాసెస్ చేసిన మంసం. ప్రాసెస్ చేసిన మాంసం మైక్రోవేవ్ అవెన్ రేడియేషన్‌కి గురైనప్పుడు కొలెస్ట్రాల్ ఆక్సిడేషన్ ప్రొడక్ట్స్ గా రూపాంతరం చెందుతుంది. ఈ తరహా కొవ్వులు కరొనరీ ఆర్టరీ డిసీజ్ కు దారితీస్తాయి. దీంతో గుండె ఆరోగ్యం దెబ్బతింటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. పుట్టగొడుగులు వద్దు.. పుట్టగొడుగలను మైక్రోవేవ్‌లో వండినా, ఉడికించినా, వేడి చేసినా దానిలో పోషకాలు నాశనం అవుతాయి. మైక్రోవేవ్‌లోని ఎలక్ట్రోమ్యాగ్నెటిక్ రేడియేషన్ కారణంగా పుట్టగొడుగుల్లోని పోషకాలు పోతాయి. కోడిగుడ్లను తక్కువ సమయంలో ఉడికించడానికి కొంతమంది అవెన్ వాడుతుంటారు. మైక్రోవేవ్‌లో గుడ్లను ఎక్కువ ఉష్ణోగ్రతలో ఉడికిస్తారు. ఇలా చేస్తే.. అందులోని కీలక పోషకాలు పోతాయి.

# గొడవలు రావడానికి ఇవే 4 ప్రధాన కారణాలు..







కపుల్స్ మధ్య చిన్నా, పెద్ద గొడవలు అవుతూనే ఉంటాయి. వీటిని ఎలా సాల్వ్ చేయాలో ముందు నుంచే ఆలోచించాలి. లేకపోతే ఈ గొడవలే చినికి చినికి గాలివానలా మారి విడాకుల వరకూ వెళ్తున్నాయి. అలా కాకుండా ఉండాలంటే వచ్చే సమస్యలు ఏంటి? వాటిని ఎలా పరిష్కరించాలో తెలుసుకుందాం. మాటలనడం.. గొడవలు అయినప్పుడు ఒకరినొకరు మాటలనుకోవడం చాలా కామన్. ఒకరు అంటుంటే మరొకరు ఆ మాటలు తీసుకోకుండా మరికొన్ని అంటారు. ఇవన్నీ అగ్గి రాజేసినట్టు గొడవ పెద్దదవ్వడానికి కారణమవుతుంది. అలా కాకుండా ఉండాలంటే ఒకరు మాటలన్నప్పుడు మౌనంగా ఉండడం, వాదన తగ్గించడం మంచిది. అర్థం చేసుకోకపోవడం.. చాలా గొడవలకి కారణం అర్థం చేసుకోకపోవడం. భార్య ఏం ఆలోచిస్తుందో భర్త ఆలోచించడు. భర్త ఏమనుకుంటున్నాడో భార్య ఆలోచించదు. దీంతో ఇద్దరి ఆలోచనలు వేరు. అది అర్థం కాకనే గొడవలు జరుగుతాయి. కాబట్టి, ఎదుటివారు ఏం చెబుతున్నారో అర్థం చేసుకవడం ముఖ్యం. పోల్చడం.. ఇది కూడా గొడవలకి పెద్ద కారణమే. దంపతుల్లో ఎవరో ఒకరు తమ పార్టనర్‌ని పొరుగువారితో పోల్చడం మంచిది. ప్రతి ఒక్కరూ కూడా ప్రత్యేకమే. ప్రతి ఒక్కరిలో ఒక్కో రకమైన లక్షణాలు ఉంటాయని గ్రహించి ముందుగా ఒకరినొకరు పోల్చుకోవడం మానేయండి. బ్లాక్ మెయిలింగ్.. బ్లాక్ మెయిలింగ్ కూడా సంబంధాల్లో చిచ్చుపెట్టడానికి ప్రధాన కారణం. అది ప్రేమైనా ఏ రకమైనా బంధమైనా బ్లాక్ మెయిల్ చేయడం వల్ల రిలేషన్ షిప్‌లో గొడవలకి ప్రధాన కారణం. కాబట్టి, ఎప్పుడు కూడా అలా కాకుండా ప్రేమగా ట్రీట్ చేయడం మంచిది.







## సువెన్ ఫార్మా, కొహాన్స్ లైఫ్‌సైన్సెస్ విలీనానికి ఎన్‌సీఎల్‌టీ అనుమతి

హైదరాబాద్: సువెన్ ఫార్మాస్యూటికల్స్, కొహాన్స్ లైఫ్‌సైన్సెస్ విలీనానికి ఎన్‌సీఎల్‌టీ (నేషనల్ కంపెనీ లా ట్రైబ్యునల్) ఈనెల 27న అనుమతి ఇచ్చింది. దీంతో ఈ రెండు కంపెనీల విలీన ప్రక్రియ 3 నెలల్లో పూర్తవుతుందని తెలుస్తోంది. రెండు కంపెనీలు కలిస్తే, సీడీఎంఓ (కాంట్రాక్ట్ డెవలప్‌మెంట్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్ ఆర్గనైజేషన్) విభాగంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం గల ఔషధ సంస్థ రూపుదిద్దుకునే అవకాశం ఉంది. అధిక వృద్ధి ఉన్న యాంటీబాడీ డ్రగ్ కంజుగేట్స్ (ఏడీసీ), అలిగోన్యూక్లియోటైడ్స్, స్మాల్ మాలిక్యూల్స్ విభాగాల్లో కార్యకలాపాలు సాగించగల సత్తా ఉన్న సంస్థగా ఎదుగుతామని సువెన్ ఫార్మాసూటికల్స్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ వివేక్ శర్మ వివరించారు. వచ్చే అయిదేళ్లలో 1 బిలియన్ డాలర్ల (సుమారు రూ.8500 కోట్ల) ఆదాయాలు గల కంపెనీ కావాలనే లక్ష్యాన్ని చేరుకోగలుగుతామని అన్నారు. ఈ విలీనంతో స్థిరమైన వృద్ధితో ముందుకు సాగే అవకాశం వస్తుందని సువెన్ ఫార్మా ఎండీ వి.ప్రసాదరాజు తెలిపారు.

# ఎలక్ట్రానిక్స్ విడిభాగాలకు రూ.22,919 కోట్ల పథకం

### 90,000కు పైగా ఉద్యోగాలకు వీలు



దిల్లీ: దేశీయంగా సెమీకండక్టర్ యేతర (పాసివ్) ఎలక్ట్రానిక్స్ విడిభాగాల ఉత్పత్తి పెంచేందుకు రూ.22,919 కోట్ల కేటాయింపులతో.. ఒక 'ఎలక్ట్రానిక్స్ కాంపోనెంట్ మాన్యుఫాక్చరింగ్ స్కీమ్'కు కేంద్ర మంత్రి మండలి ఆమోద ముద్ర వేసింది. కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఈ విషయాన్ని వెల్లడించారు. పాసివ్ ఎలక్ట్రానిక్స్ విడిభాగాల తయారీ ప్రోత్సాహానికి తలపెట్టిన తొలి పథకం ఇదే. ఆరేళ్ల పాటు అమల్లో ఉండే ఈ పథకం ద్వారా రూ.59,350 కోట్ల పెట్టుబడులు వస్తాయని, ప్రత్యక్షంగా 91,600 మందికి ఉద్యోగాలు వస్తాయని మంత్రి తెలిపారు. టెలికాం, వినియోగదారు ఎలక్ట్రానిక్స్, వాహన, వైద్య పరికరాలు, విద్యుత్ రంగాల అవసరాలను ఇది తీరుస్తుందన్నారు. రూ.4.56 లక్షల కోట్ల విలువైన పరికరాల ఉత్పత్తికి ఈ పథకం ఊతం ఇవ్వగలదని వివరించారు. వచ్చే మూడు వారాల్లో ఎలక్ట్రానిక్స్ తయారీ పథకాన్ని ప్రభుత్వం నోటిఫై చేయనున్నట్లు వైష్ణవ్ తెలిపారు.

**సైనిక దళాలకు హెచ్ఏఎల్ 156 హెలికాప్టర్లు**

స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన భారత తొలి తేలికపాటి పోరాట హెలికాప్టర్ 'ప్రచండ్' సైనికదళాల్లో చేరబోతోంది. మొత్తం 156 హెలికాప్టర్ల కోసం హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఏఎల్)తో రూ.62,700 కోట్ల విలువైన రెండు ఒప్పందాలను రక్షణ శాఖ శుక్రవారం కుదుర్చుకుంది. ఇందులో వాయుసేనకు 66, సైన్యానికి 90 హెలికాప్టర్లు చేరతాయి. అంతకుముందు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని భద్రతా వ్యవహారాల మంత్రివర్గ సంఘం (సీసీఎస్) ఈ హెలికాప్టర్ల సమీకరణకు పచ్చజెండా ఊపింది. ఈ లోహవిహంగం 5వేల మీటర్లకుపైగా ఎత్తుకు చేరుకోగలదు. పర్వత ప్రాంతాల్లో అత్యంత కచ్చితత్వంతో దాడి చేయగలదు.

## సోమవారం ప్రత్యేక క్లియరింగ్ సెషన్.. బ్యాంకులకు ఆర్‌బీఐ ఆదేశం

ఏప్రిల్ ఒకటి నుంచి కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభం కానున్న వేళ బ్యాంకులకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక ఆదేశాలు జారీ చేసింది. మార్చి 31న ఆర్థిక సంవత్సరం ముగింపు నేపథ్యంలో ఆ రోజు నిర్వహించే ప్రత్యేక క్లియరింగ్ కార్యకలాపాల్లో అన్ని బ్యాంకులు తప్పనిసరిగా పాల్గొనాలని సూచించింది. ఆర్థిక సంవత్సరం ముగింపు రోజే ప్రభుత్వ ఆదాయం, చెల్లింపులు పూర్తవ్వాల్సి ఉంటుంది. అందుకే ఆ లావాదేవీలు నిర్వహించే బ్యాంకులు విధులు నిర్వర్తించేలా ఆర్‌బీఐ నిర్ణయం తీసుకుంది. ఒక్క బ్యాంకులే కాదు.. ఈ నెల 29, 30, 31వ తేదీల్లో దేశవ్యాప్తంగా ఆదాయపు పన్ను విభాగం, సీజీఎస్టీ కార్యాలయాలు పనిచేయనున్నాయి. సోమవారం (31న) రంజాన్ ఉన్నప్పటికీ.. ఈ నెల 31తో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగియనున్న నేపథ్యంలో ఆయా కార్యాలయాలు పనిచేస్తాయి. పెండింగ్‌లో ఉన్న పన్ను సంబంధిత లావాదేవీలను చెల్లింపుదార్లు పూర్తి చేసేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు బ్యాంకింగ్ వర్గాలు తెలిపాయి.




## గిగ్ వర్కర్లకు పెన్షన్.. స్విగ్గీ, జొమాటో, ఉబర్ నుంచి 2% కాంట్రిబ్యూషన్!

గిగ్ వర్కర్ల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకునే దిశగా అడుగులు వేస్తోంది. వారికి పెన్షన్ అందించే ఉద్దేశంతో ఫుడ్ డెలివరీ, క్యాబ్, ఇ-కామర్స్ సంస్థలైన స్విగ్గీ, జొమాటో, బ్లింకిట్, ఉబర్ వంటి వాటి నుంచి పెన్షన్ ఫండ్‌గా కొంత మొత్తం వసూలుచేయాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించి కార్మిక మంత్రిత్వ శాఖ, గిగ్ వర్కర్ల యూనియన్లు, అగ్రిగేటర్లతో చర్చలు నడుస్తున్నట్లు సమాచారం. ప్రతిపాదిత స్కీమ్ ప్రకారం.. ప్లాట్‌ఫామ్ అగ్రిగేటర్లు వర్కర్ సంపాదించే ఆదాయంపై 2 శాతం మొత్తాన్ని పెన్షన్ ఫండ్‌కు జమ చేయాల్సి ఉంటుంది. అయితే, ఈ మొత్తం వర్కర్లు ఆదాయానికి అదనం. వారి వేతనాల్లోంచి మినహాయించరు. ఉదాహరణకు ఒక వర్కర్ ఆర్డర్‌కు రూ.15 ఆర్జిస్తే అందుకు 2 శాతం మొత్తం అంటే 30 పైసలు వారి ఈపీఎఫ్‌కు జమ చేయాల్సిఉంటుంది. ఇలా సమకూరిన మొత్తాన్ని ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ నిర్వహిస్తుంది. అంటే వారికి కూడా ఉద్యోగుల్లానే యూఏఎన్ నంబర్‌ను కేటాయిస్తారు. రాబోయే రెండు, మూడు వారాల్లో దీనిపై ఓ స్పష్టత రానుంది.



## జీతాల పెంపుపై గూగుల్ ఉద్యోగుల అసంతృప్తి

ప్రముఖ టెక్ కంపెనీ గూగుల్‌లో పనిచేసే ఉద్యోగులు జీతాల పెంపుపై అసంతృప్తిగా ఉన్నారు. వారు ఆశించిన స్థాయిలో ఈ సంవత్సరం జీతాల పెంపు లేకపోవడమే ఇందుక్కారణంగా తెలుస్తోంది. ఈ అంశాన్ని సంస్థ ఉద్యోగులు ఉన్నతస్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు బిజినెస్ ఇన్‌సైడర్ తన కథనంలో పేర్కొంది.

మార్చి 25న జరిగిన సమావేశంలో జీతాల పెంపు విషయం చర్చకు వచ్చింది. ఇందులో చాలామంది ఉద్యోగులు తాజా పెంపుపై అసంతృప్తి వ్యక్తంచేశారు. కంపెనీ ఆర్థిక సామర్థ్యం మెరుగ్గా ఉన్నప్పటికీ 2025 సంవత్సరానికి గానూ ప్యాకేజీని స్వల్పంగా పెంచినట్లు తెలిపారు. ముఖ్యంగా జీవన వ్యయాలు పెరుగుతున్న నేపథ్యంలో గణనీయమైన జీతాల పెరుగుదల లేకపోవడంతో నిరాశ చెందారు. ఈవిషయంపై గూగుల్ వైస్ ప్రెసిడెంట్ జాన్ కేసీ స్పందించారు. 80 శాతం కంటే ఎక్కువమంది ఉద్యోగులు 2025లో తమ వేతనాల్లో గత ఏడాదితో పోలిస్తే పెరుగుదల చూశారని తెలిపారు. అయితే నాన్-టెక్నికల్‌తో పాటు కొన్ని విభాగాల్లోని వాళ్లు మాత్రం తక్కువ ప్యాకేజీలు అందుకున్నట్లు ఆయన అంగీకరించారు.



## పరిమితి దాటితే వాతే.. ఏటీఎం విత్‌డ్రాపై 23 ఛార్జీ

ముంబయి: ఏటీఎంలో లావాదేవీ ఇక భారం కానుంది. నెలవారీ ఉచిత పరిమితి దాటిన తర్వాత ఒక్కో లావాదేవీపై రూ.23 చొప్పున వసూలు చేసుకునేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకులకు అనుమతిచ్చింది. మే 1 నుంచి పెరిగిన ఛార్జీలు అమల్లోకి రానున్నాయి. సాధారణంగా కస్టమర్లకు ఒక నెలలో సొంత బ్యాంకు ఏటీఎం నుంచి ఐదు లావాదేవీలు (నగదు, ఇతర ఆర్థిక లావాదేవీలు) ఉచితంగా పొందొచ్చు. అదే వేరే బ్యాంకు ఏటీఎం నుంచి అయితే మెట్రో ప్రాంతాల్లో 5 లావాదేవీలు, ఇతర ప్రాంతాల్లో 3 లావాదేవీలకు అనుమతిస్తారు. ఈ పరిమితి దాటితే లావాదేవీ రుసుము చెల్లించాల్సి ఉంటుంది. ప్రస్తుతం ఒక్కో లావాదేవీకి రూ.21 చొప్పున ఖాతాదారుల నుంచి రుసుము వసూలు చేస్తున్నారు. ఆర్‌బీఐ తాజాగా అనుమతించిన నేపథ్యంలో ఆ మొత్తం రూ.23కి పెరగనుంది.

ఒకప్పుడు బ్యాంకింగ్ సేవల్లో విప్లవాత్మకంగా భావించిన ఏటీఎంలు.. ఇప్పుడు డిజిటల్ చెల్లింపుల పెరుగుదలతో సవాళ్లను ఎదుర్కొంటున్నాయి. ఆన్‌లైన్ వాలెట్లు, యూపీఐ లావాదేవీలు పెరగడంతో ఏటీఎంల నుంచి నగదు ఉపసంహరణ గణనీయంగా తగ్గింది. ప్రభుత్వ గణాంకాల ప్రకారం 2013-14లో డిజిటల్ చెల్లింపులు రూ.952 లక్షల కోట్లు ఉండగా, 2022-23 నాటికి ఇది రూ.3,658 లక్షల కోట్లకు చేరుకుంది. తాజా ఫీజు పెంపు నేపథ్యంలో ఇప్పటికీ నగదు లావాదేవీలపై ఆధారపడే వినియోగదారులపై భారం పడే అవకాశం ఉంది. ఇది వారిని డిజిటల్ చెల్లింపుల వైపు నడిపించే అవకాశం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## చిన్న మొత్తాల పొదుపు పథకాలపై వడ్డీ రేట్లు యథాతథం



దిల్లీ: చిన్న మొత్తాల పొదుపు పథకాలపై వడ్డీ రేట్లను కేంద్ర ప్రభుత్వం యథాతథంగా కొనసాగించింది. పీపీఎఫ్, సుకన్య సమృద్ధి యోజన, నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్ వంటి పథకాల వడ్డీ రేట్లలో ఈసారీ మార్పు చేయలేదు. 2025 ఏప్రిల్ 1 నుంచి జూన్ 30 వరకు ప్రస్తుత వడ్డీ రేట్లే ఉంటాయని ఆర్థిక శాఖ తెలిపింది. వివిధ చిన్న మొత్తాల పొదుపు పథకాలకు 2024-25 నాలుగో త్రైమాసికానికి (జనవరి- మార్చి) నోటిఫై చేసిన వడ్డీ రేట్లే వచ్చే ఏప్రిల్- జూన్ త్రైమాసికానికి వర్తిస్తాయని నోటిఫికేషన్‌లో పేర్కొంది. ఇలా వడ్డీ రేట్లు మార్చకపోవడం ఇది వరుసగా ఐదోసారి.

నోటిఫికేషన్ ప్రకారం.. సుకన్య సమృద్ధి యోజన పథకం కింద చేసే డిపాజిట్లకు 8.2% వడ్డీ రేటు లభిస్తుంది. మూడేళ్ల కాలపరిమితి డిపాజిట్లకు 7.1% వడ్డీ రేటు కొనసాగుతుంది. పీపీఎఫ్‌కూ ఇదే వడ్డీ రేటు వర్తిస్తుంది. పోస్టాఫీస్ పొదుపు డిపాజిట్లపై వడ్డీ రేట్లు కూడా ఎలాంటి మార్పు లేకుండా 4 శాతమే కొనసాగనుంది. కిసాన్ వికాస్ పత్ర పథకానికి వడ్డీ రేటు 7.5% (115 నెలలకు మెచ్యూరిటీ), నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్ పథకానికి 7.7%, నెలవారీ ఆదాయ పథకంపై 7.4% వడ్డీ రేటు లభించనుంది. చివరి సారిగా 2023-24 నాలుగో త్రైమాసికంలో ఈ వడ్డీ రేట్లను సవరించింది.

# బ్రిటన్‌కు గుడ్‌బై చెప్పే ఆలోచనలో లక్ష్మీ మిత్తల్

ప్రముఖ పారిశ్రామికవేత్త, ఆర్సెలార్ మిత్తల్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ లక్ష్మీమిత్తల్ బ్రిటన్‌కు గుడ్‌బై చెప్పనున్నారా..? మూడు దశబ్దాలుగా అక్కడే నివసిస్తోన్న ఆయన కొత్త ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ఆ దేశాన్ని వీడాలని అనుకుంటున్నట్లు సమాచారం. ఆయనతోపాటు పలువురు సంపన్నులు కూడా అదే యోచనలో ఉన్నారు. ఈమేరకు అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి.

నాన్-డోమ్ పన్ను విధానాన్ని రద్దు చేయాలని బ్రిటన్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ పన్ను విధానం కింద యూకే నివాసితులు విదేశాల్లో సంపాదించిన ఆదాయంపై బ్రిటన్ ప్రభుత్వానికి ఎలాంటి పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు. 226 సంవత్సరాల నుంచి ఈ పన్ను వెసులుబాటు ఉంది. అయితే ఇప్పుడు ఈ విధానాన్ని తొలగించాలని అక్కడి ప్రభుత్వం నిర్ణయించింది. ఇది అక్కడ నివాసం ఉంటున్న సంపన్నులను ఆలోచనలో పడేసింది. వారు యూకేను వీడి.. పన్ను మినహాయింపులకు స్వర్గధామంగా ఉండే ఇతర దేశాలపై దృష్టిసారించేలా చేసింది. ఈ జాబితాలో ఉన్న స్టీల్ దిగ్గజం లక్ష్మీ మిత్తల్ ఈ ఏడాదిలోపు తుది నిర్ణయం తీసుకొనే అవకాశం ఉందని మీడియా కథనం పేర్కొంది.

సండే టైమ్స్ రిచ్ లిస్ట్ గత ఏడాది విడుదల చేసిన జాబితా ప్రకారం మిత్తల్ సంపద 14.9 బిలియన్ పౌండ్లుగా ఉంది. ఆ జాబితాలో ఆయన ఏడో స్థానంలో నిలిచారు. ఐరోపా, అమెరికాలో ఆయనకు ఎన్నో విలువైన ఆస్తులు ఉన్నాయి. లండన్‌లోని ప్రఖ్యాత కెన్సింగ్టన్ ప్యాలెస్ గార్డెన్స్ ప్రాంతంలో ఆయనకు ఒక విలాస భవంతి ఉంది. ప్రస్తుతం ఆయన దుబాయ్‌లో పెట్టుబడులు పెడుతున్నారని ఆ కథనం వెల్లడించింది. ప్రస్తుతం యూకేలో పన్ను మినహాయింపులు రద్దు చేయడంతో.. ఇప్పుడు లక్ష్మీ మిత్తల్ యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, స్విట్జర్లాండ్,



ఇటలీలో ఏదో ఒకదానికి మకాం మార్చాలనుకుంటున్నారని తెలుస్తోంది.

స్టీల్ ఉత్పత్తిలో ఆర్సెలార్ మిత్తల్ ప్రపంచంలోనే రెండో స్థానంలో ఉంది. 24 బిలియన్ యూరోల విలువైన ఆ సంస్థలో మిత్తల్ కుటుంబానికి 40 శాతం వాటా ఉంది. 2021లో లక్ష్మీమిత్తల్ సీఈఓగా దిగిపోవడంతో.. ఆయన కుమారుడు ఆదిత్య మిత్తల్ ఆ బాధ్యతలు స్వీకరించారు. అయితే సంపన్నులు దేశాన్ని వీడటం ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తుందని విమర్శకులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఇదిలాఉంటే.. బ్రిటన్ మాజీ ప్రధాని రిషి సునాక్ - అక్షతా మూర్తికి ఈ పన్నుల సెగ తగిలిన సంగతి తెలిసిందే. ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి కుమార్తె అయిన అక్షతామూర్తి.. బ్రిటన్‌కు వెలుపల సంపాదించిన సొమ్ముపై పన్నులు చెల్లించట్లేదని సునాక్‌పై ఆయన ప్రత్యర్థులు ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. ఇదికాస్తా తీవ్ర వివాదస్పదం కావడంతో స్పందించిన ఆమె.. ఇకపై ప్రపంచవ్యాప్తంగా ఆర్జించే ధనంపై కూడా తాను యూకేలో పన్ను చెల్లిస్తానని అప్పట్లో ప్రకటించారు.

## నష్టాల్లో ముగిసిన సూచీలు.. ఈ ఏడాది 5% లాభాలు పంచిన సెన్సెక్స్, నిఫ్టీ




ముంబయి: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం చివరి ట్రేడింగ్ రోజును దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగించాయి. సెన్సెక్స్ 191 పాయింట్లు నష్టపోగా.. నిఫ్టీ 72 పాయింట్లు కోల్పోయింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలపై ప్రకటన చేయనున్న (ఏప్రిల్ 2) వేళ మదుపర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. ముఖ్యంగా ఐటీ, ఆటోమొబైల్ షేర్లలో అమ్మకాల ఒత్తిడి సూచీలపై ప్రభావం చూపించింది.

సెన్సెక్స్ ఉదయం 77,690.69 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 77,606.43) స్వల్ప లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 77,185.62- 77,766.70 మధ్య కదలాడింది. చివరికి 191.51 పాయింట్లు నష్టంతో 77,414.92 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 72.60 పాయింట్ల నష్టంతో 23,519.35 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 85.48గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో ఇండస్ ఇండ్ బ్యాంక్, మహీంద్రా అండ్ మహీంద్రా, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, మారుతీ సుజుకీ, ఇన్ఫోసిస్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. కోటక్ మహీంద్రా బ్యాంక్, హిందుస్థాన్ యూనిలీవర్, ఐసీఐసీఐ బ్యాంక్,

టాటా మోటార్స్, నెస్లే ఇండియా షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 74 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 3077 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25) చివర్లో సూచీలు నష్టాలు ఎదుర్కొన్నప్పటికీ.. మదుపర్లకు మాత్రం 5 శాతానికి పైగా రెండు సూచీలు ప్రతిఫలాన్ని ఇచ్చాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ 7.48 శాతం, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 5.4 శాతం చొప్పున లాభాలను నమోదు చేశాయి. శని, ఆదివారాలతో పాటు రంజాన్ సందర్భంగా సోమవారం (మార్చి 31) మార్కెట్‌కు సెలవు.





# ఊహకందనన్ని వసూళ్లు సాధిస్తుంది....

ప్రేక్షకుల్ని నవ్వించడంలో విజయం సాధించామన్నారు సూర్యదేవర నాగవంశీ. ఎవరూ ఊహించని స్థాయిలో మా సినిమాకి వసూళ్లు వస్తాయన్నారు. ఆయన సమర్పణలో రూపొందిన చిత్రం 'మ్యాడ్ స్క్వేర్'. విజయవంతమైన 'మ్యాడ్'కి కొనసాగింపుగా రూపొందగా, సంగీత్ శోభన్, నార్నె నితిన్, రామ్ నితిన్ కథానాయకులుగా నటించారు. కల్యాణ్ శంకర్ దర్శకుడు. హారిక సూర్యదేవర, సాయిసౌజన్య నిర్మాతలు. శుక్రవారమే ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఈ సందర్భంగా చిత్రబృందం హైదరాబాద్‌లో విలేకర్ల సమావేశం నిర్వహించింది. నాగవంశీ మాట్లాడుతూ "థియేటర్లన్నీ హౌస్‌ఫుల్ అవుతూ భారీ స్థాయిలో ప్రారంభ వసూళ్లు వస్తున్నాయి. ప్రేక్షకుల్ని నవ్వించడం కోసమే ఈ సినిమా తీస్తున్నామని ముందు నుంచీ చెబుతూ వచ్చాం. ఈ వేసవిలో అందరికీ నవ్వులు పంచుతుంది" అన్నారు. నిర్మాత హారిక సూర్యదేవర మాట్లాడుతూ "యువతరమే కాకుండా, కుటుంబ ప్రేక్షకులు కూడా సినిమాకి వస్తున్నారు" అన్నారు. ఈ కార్యక్రమంలో దర్శకుడు కల్యాణ్ శంకర్, నటి ప్రియాంక జవాల్కర్ పాల్గొన్నారు.


# విజయాలు సాధించడమే సక్సెస్ కాదు..

గత కొన్ని రోజులుగా సిడ్నీలో పర్యటిస్తున్నారు నటి సమంత . ఇటీవల అక్కడ జరిగిన ఇండియన్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ సిడ్నీలో ఆమె పాల్గొన్నారు. ఎన్నో ఇబ్బందులు ఎదురైనప్పటికీ కెరీర్‌లో రాణించడంపై మాట్లాడారు. సక్సెస్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సక్సెస్ అంటే విజయాలు సాధించడం మాత్రమే కాదని.. సామాజిక పట్టింపులు, కట్టుబాట్ల నుంచి విముక్తి పొందడమంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. స్వేచ్ఛగా జీవించడం, మూస ధోరణి భావనలను సవాలు చేయడం గురించి ఆమె హైలైట్ చేస్తూ మాట్లాడారు.

"నా దృష్టిలో సక్సెస్ అంటే స్వేచ్ఛ, స్వతంత్రం. నేను విజయవంతమయ్యానని ఇతరులు చెప్పేవరకు వేచి ఉండను. సక్సెస్ అంటే.. మనకు నచ్చినవిధంగా జీవించడం అలాగే, మన అభిరుచికి తగ్గట్టుగా పనులు చేయడం. అంతేకానీ, మహిళలను ఒకచోట బంధించి ఇది చేయాలి? ఇది చేయకూడదు అని చెప్పడం కాదు. నిజ జీవితంలో ఎన్నోరకాల పాత్రలను పోషిస్తూ అన్నింటిలో సమర్థంగా రాణించగలగడమే సక్సెస్" అని సమంత తెలిపారు. కెరీర్ పరంగా తాను నిర్మాతగా మారడంపైనా ఆమె మాట్లాడారు. నూతన టాలెంట్, అద్భుతమైన కథలను ప్రేక్షకులను అందించేందుకే తాను నిర్మాణరంగంలోకి అడుగుపెట్టానని అన్నారు.



# సూపర్ హీరో జానర్‌లో..



కథానాయకుడు రవితేజ 'మాస్ జాతర'తో అలరించేందుకు సిద్ధంగా ఉన్నారు. ప్రస్తుతం ఈ సినిమా ముగింపు దశలో ఉంది. ఈలోగానే రవితేజ తన తదుపరి చిత్రం కోసం కిశోర్ తిరుమలతో పాటు 'మ్యాడ్' ఫేమ్ కల్యాణ్ శంకర్ చెప్పిన కథలకు పచ్చజెండా ఊపినట్లు వార్తలొచ్చాయి. అయితే ఇప్పుడీ రవితేజ – కల్యాణ్‌ల ప్రాజెక్ట్‌కు సంబంధించి అధికారికంగా స్పష్టత వచ్చింది. దీన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థలో నిర్మించనున్నట్లు సూర్యదేవర నాగవంశీ ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. ఇది సూపర్ హీరో జానర్‌లో సాగే సోషియో ఫాంటసీ చిత్రంగా ఉంటుందని తెలియజేశారు. మరి ఇది కిశోర్ తిరుమల సినిమా కన్నా ముందుగా సెట్స్‌పైకి వెళ్తుందా? లేక దాని తర్వాత ప్రారంభమవుతుందా? అన్నది తేలాల్సి ఉంది. ఇక ప్రస్తుతం సితార సంస్థలో రవితేజ చేస్తున్న 'మాస్ జాతర' ఈ వేసవిలోనే థియేటర్లలోకి రానుంది. త్వరలోనే విడుదల తేదీపై స్పష్టత రానుంది.



# పూరీ జగన్నాథ్ చిత్రానికి నో చెప్పా..

వివాహం తర్వాత కూడా కెరీర్‌లో రాణిస్తున్నారు నటి రకుల్ ప్రీత్ సింగ్ . తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్నారామె. కెరీర్ ఆరంభం, పెళ్లి గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. మోడలింగ్ రోజుల్లో దక్షిణాది చిత్ర పరిశ్రమ గురించి తనకు పెద్దగా ఏమీ తెలియదన్నారు. తొలి సినిమా అవకాశం వచ్చినప్పుడు ఈ పరిశ్రమ గురించి తెలియక ఆసక్తి చూపించలేదన్నారు. పూరీ జగన్నాథ్ చిత్రానికి కూడా నో చెప్పానని వెల్లడించారు. "కాలేజ్‌లో చదువుకుంటూనే మోడలింగ్ చేశా. ఆ సమయంలో నా ఫొటోలు చూసి కన్నడ చిత్ర పరిశ్రమ నుంచి తొలి సినిమా అవకాశం వచ్చింది. నిజం చెప్పాలంటే అప్పట్లో నాకు దక్షిణాది చిత్ర పరిశ్రమ గురించి పెద్దగా పరిచయం లేదు. అక్కడి చిత్రాలూ చూడలేదు. దాంతో అవకాశం వచ్చినప్పుడు మొదట ఎంతో ఆలోచించా. వాళ్లు నా తండ్రికి ఫోన్ చేసి మాట్లాడటంతో 'గిల్లి'లో యాక్ట్ చేశా. సినిమా షూటింగ్ వల్ల చదువు విషయంలో కాస్త సమస్యలు తలెత్తాయి. తొలి చిత్రంతోనే నటన ఎంతగానో నచ్చింది. చదువు పూర్తి చేసి సినిమాల్లోనే కొనసాగాలని నిర్ణయించుకున్నా" "తొలి సినిమా విడుదలయ్యాక పూరీ జగన్నాథ్ నుంచి ఫోన్ వచ్చింది. ఆయన 70 రోజులు డేట్స్ అడిగారు. దానికి నేను అంగీకరించలేదు. కాలేజ్ ఉందని.. కావాలంటే నాలుగు రోజులు ఇస్తానన్నట్లు చెప్పాను. ఎందుకంటే, సినిమాల్లో ఎన్ని రోజుల వర్క్ ఉంటుందనేది అప్పట్లో నాకు పెద్దగా తెలియదు కాబట్టి అలా మాట్లాడాను. నా ఇబ్బందిని ఆయన అర్థం చేసుకున్నారు. అది మాత్రమే కాదు..




# 'రాబిన్‌హుడ్' బలం స్వచ్ఛమైన వినోదమే!

ఈ ఉగాదికి కుటుంబమంతా కలిసి చూసే ఓ మంచి వినోదాత్మక చిత్రం మా 'రాబిన్‌హుడ్' అనీ, థియేటర్లలో ప్రేక్షకులు ఆస్వాదిస్తున్న తీరు ఎంతో తృప్తినిచ్చిందని చెప్పారు వెంకీ కుడుముల. ఆయన దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'రాబిన్‌హుడ్'. నితిన్, శ్రీలీల జంటగా నటించారు. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ ఎర్నేని, వై.రవిశంకర్ సంయుక్తంగా నిర్మించారు. శుక్రవారమే ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ చిత్రానికి లభిస్తున్న స్పందనపై ఆనందం వ్యక్తం చేస్తూ చిత్రబృందం విలేకర్ల సమావేశం నిర్వహించింది. వెంకీ కుడుముల మాట్లాడుతూ "రెండు థియేటర్లని సందర్శించి ప్రేక్షకుల స్పందనని గమనించాం. చిన్న పిల్లలు కూడా సినిమాని చాలా బాగా ఆస్వాదిస్తున్నారు. నితిన్ నటన, రాజేంద్రప్రసాద్ – వెన్నెల కిశోర్ కామెడీ, కథలో మలుపులు, డేవిడ్ వార్నర్ సందడి ప్రేక్షకుల్ని ఎంతగానో మెప్పిస్తోంది" అన్నారు. నిర్మాత వై.రవిశంకర్ మాట్లాడుతూ "మంచి కథతోపాటు, అందమైన పాటలు, హాస్యం ఉన్న చిత్రమిది. యువతరం, కుటుంబ ప్రేక్షకులు అనే తేడా లేకుండా అందరినీ మెప్పిస్తోంది. స్వచ్ఛమైన వినోదమే ఈ సినిమాకి బలం. ప్రతి షోకీ వసూళ్లు పెరుగుతున్నాయి. ఈ పండగకి మా 'రాబిన్‌హుడ్' విజేతగా నిలుస్తాడు" అన్నారు.

# మెగా ఫోన్ పట్టనున్న స్టార్ హీరో..

హృతిక్ రోషన్ హీరోగా తెరకెక్కిన 'క్రిష్' సిరీస్ సినిమాలు మంచి ప్రేక్షకాదరణతో బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపించాయి. ఇప్పటికే విడుదలైన మూడు భాగాలు భారీ విజయాన్ని అందుకోగా నాలుగో భాగం కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

ఇప్పుడు ఫ్యాన్స్‌ను సర్‌ప్రైజ్ చేస్తూ ఈ సినిమా గురించి అప్‌డేట్ పంచుకున్నారు హృతిక్ తండ్రి, దర్శకుడు రాకేశ్ రోషన్. 'క్రిష్ 4'కు హృతిక్ దర్శకత్వం వహించనున్నట్లు స్పష్టంచేశారు. "25 ఏళ్ల కిత్రం నిన్ను యాక్టర్‌గా ఇండస్ట్రీకి పరిచయం చేశాను. ఇప్పుడు మళ్లీ 25 ఏళ్ల తర్వాత ఆదిత్యచోప్రా, నేను కలిసి నిన్ను డైరక్టర్‌గా పరిచయం చేస్తున్నాం. దర్శకుడిగానూ నువ్వు ఎన్నో విజయాలు అందుకోవాలని కోరుకుంటున్నా. ప్రతిష్టాత్మకమైన 'క్రిష్ 4'కు నువ్వు దర్శకత్వం వహించడం ఆనందంగా ఉంది" అని రాకేశ్ రోషన్ పోస్ట్ పెట్టారు. దీంతో బాలీవుడ్ ప్రముఖులు ఈ స్టార్ హీరోకు ఆల్ ది బెస్ట్ చెబుతున్నారు. దీనిపై అప్‌డేట్స్ కోరుతూ అభిమానులు కామెంట్స్ పెడుతున్నారు.



Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,